కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శనివారం 29 మార్చి 2025
సంపుటి: 14, సంచిక: 356 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## బెట్టింగ్ యాప్స్... నిర్మూలనకు చట్ట సవరణ!

సీఎంఓ సమావేశంలో సజ్జనార్‌కు కీలక బాధ్యతలు?




2



## కేంద్ర ఉద్యోగులకు రెండు శాతం డీఏ పెంపు

2

# కుప్పకూలిన బహుళ అంతస్తులు

ఉయ్యాల లూగిన భవనాలు

- తెలియరాని మృతులు క్షతగాత్రుల వివరాలు
- మయన్మార్‌ను వణికించిన భూకంపాలు
- థాయిలాండ్, చైనాలోనూ ప్రకంపనలు
- తీవ్రత కారణంగా పలు భవనాలు నేలమట్టం
- భారత్‌లోనూ కనిపించిన ప్రకంపనలు



బ్యాంకాక్ మార్చి 28 (నిఘా న్యూస్) మయన్మార్‌ను వరుస భూకంపాలు వణికించాయి. శుక్రవారం ఉదయం రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోవిరీటర్ల దూరంలో 10 కిలోవిరీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్ల- ఎత్తయిన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక విరీడియా వెల్లడిరచింది. ఈ భూ ప్రకంపనలతో మయన్మార్‌లోని మండలేలో గల ఐకానిక్ అవా వంతెన కుప్ప కూలిపోయింది. ఇరావడీ నదిలోకి వంతెన కూలిపోయిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కూడా భూమి కంపించింది. థాయ్‌లాండ్

..మిగతా 2లో



## భూకంప బాధిత దేశాలకు అండ

మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు

ప్రధాని నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి

2



### నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై

# ఎఫ్ఐఆర్ కట్టొద్దు

త్రిసభ్య కమిటీ విచారణ జరుపుతున్నందున పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ మార్చి 28 (నిఘా న్యూస్): జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం కొట్టివేసింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ విచారణ జరుపుతున్నందున ఈ దశలో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించలేమని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీని కేంద్ర నోటిఫై చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తన నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరీ కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం నోటిఫై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధనలోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది. జస్టిస్ వర్మ అలహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని


..మిగతా 2లో

### ప్రపంచ స్థాయిలో భారతీయులే ...

# సంపద సృష్టికర్తలు

## ఇక భవిష్యత్తు అంతా భారతీయులదే: చంద్రబాబు

- ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప అడుగు
- ఆర్థిక సంస్కరణల తరువాత చైనా రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది
- ఆర్థిక సంస్కరణలు దేశం ముఖచిత్రాన్ని మార్చివేశాయి
- భారత్ కూడా సంస్కరణల తరువాత అభివృద్ధి బాట పట్టింది
- కమ్యూనికేషన్ రంగంలో ప్రైవేట్ సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్
- చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయి
- ఐఐటీ మద్రాస్ ఆలిండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌లో చంద్రబాబు




అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం అమెరికన్ ఇండియన్లదే..!

ప్రపంచంలోనే ఏ మూలకెళ్ళి తెలుగు, తమిళంలో మాట్లాడితే ఓ పదిమంది పోగవుతారు

అమరావతి మార్చి 28 (నిఘా న్యూస్): భవిష్యత్ అంతా భారతీయులదే అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఐఐటీ మద్రాస్‌లో ఆలిండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌లో సీఎం మాట్లాడుతూ ఐఐటీ మద్రాస్ అనేక అంశాల్లో దేశంలోనే నెంబర్ వన్ అని అన్నారు. ఐఐటీ మద్రాస్ ఆన్‌లైన్ కోర్సులు అందిస్తోందని ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికల్ మంచి విజయాలు అందుకుందని చెప్పారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతం అవుతున్నాయన్నారు. ఐఐటీ మద్రాస్‌లో దాదాపు 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారని అన్నారు. ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప అడుగు అని చెప్పుకొచ్చారు. ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు. 1991 ఆర్థిక సంస్కరణలు ఎంపిక కాదు, తప్పనిసరి అని అన్నారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిందన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని తెలిపారు. ఆర్థిక సంస్కరణల తర్వాత చైనా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని వెల్లడించారు. భారత్ కూడా ఆర్థిక సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందని

..మిగతా 2లో




2

## టన్నెల్‌లో మరో మృత దేహం

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి నేటికీ ఐదు వారాలు

### ఏపీ సీఎం చంద్రబాబు

# అలా మాట్లాడటం విడ్డూరం

## కూనంనేని కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ మార్చి 28(నిఘా న్యూస్) రెండు లక్షల లోపు రుణమాఫీ అందరికీ జరగడం లేదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. టెక్నికల్ సమస్యలు ఉన్నాయని అంటున్నారు.. వాటిని పరిష్కరించి రుణమాఫీ అయ్యేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం హైదరాబాద్‌లోని పార్టీ స్టేట్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏమి కొత్తగా లేదని అభిప్రాయపడ్డారు. విద్యా రంగానికి 14 శాతం నిధులు కేటాయించాలని అడిగాము.. కానీ 8 శాతం మాత్రమే కేటాయించారని అన్నారు. నిధుల కొరత ఉందని కొన్ని రంగాలకే ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసిందని సాకులు చెప్పడం కాకుండా.. ఉన్న బడ్జెట్‌ను ఎలా వినియోగించాలనే అంశంపై ప్రభుత్వం

..మిగతా 2లో



### కాంగ్రెస్ పార్టీ ఇకనైనా

# నిజాలు మాట్లాడాలి

## ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ మార్చి 28(నిఘా న్యూస్) రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఇకనైనా నిజాలు మాట్లాడాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. కాంగ్రెస్ తాము ఇన్నాళ్లు చెప్పినవి అబద్ధాలు అని ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని అన్నారు. శాసనమండలిలో ఇవాళ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. అప్పులపై

..మిగతా 2లో

## భారత సముద్ర వాణిజ్యానికి కొత్త దిశ

తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి



2

### పాలమూరు ఎత్తిపోతలకు...

# జాతీయ హోదా ఇవ్వలేం

లిఖిత పూర్వకంగా తేల్చి చెప్పిన కేంద్ర ప్రభుత్వం



2

### కేటీఆర్ కాదు.. కవితే

# ఎక్కువ దోచుకున్నది

కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర వ్యాఖ్యలు




2

### ఏపీలో నామినేటెడ్

# పదవుల జాతర

నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు

2

# కుప్పకూలిన బహుళ అంతస్తులు

మొదటి పేజీ తరువాయి...

రాజధాని బ్యాంకాక్ లో 7.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోద్కెనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అంతేకాకుండా చ్కెనాలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. చ్కెనాలోని న్కెరుతి యునాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించినట్లు బీజింగ్ భూకంపం సంస్థ తెలిపింది. ఈ ప్రకంపనలు రిక్టరు స్కేలుపై 7.9 తీవ్రతతో నమోద్కెనట్లు వెల్లడిరచింది. భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం తీవ్రత భారీ స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉంది. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. మయన్మార్‌లో 12 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భారీ భూంకంపాలు సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.7గా నమోద్కెంది. ఈ భూకంపం కారణంగా పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో రెండుసార్లు తీవ్ర ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రకంపనల కారణంగా పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ప్రజలు భయాందోళనకు గుర్కె ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. బ్యాంకాక్‌లో ప్రకంపనల తీవ్రత 6.4, 7.3గా నమోద్కెంది. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోవిరీటర్ల దూరంలో 10 కిలోవిరీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. పలు భవనాల్లో అలారమ్ మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు. ప్రకంపనల ధాటికి అనేక భవనాలు ఊగిపోయాయి. అనేక భవంతులు నేలమట్టమయ్యాయి. ఓ భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కిందకు పడిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిన దృశ్యాలు బయటికొచ్చాయి. ప్రమాదం సమయంలో ఆ భవనంలో ఎవరైనా కార్మికులు ఉన్నారా? శిథిలాల కింద చిక్కుకుపోయారా? అన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. అయితే, 43 మంది కార్మికులు చిక్కుకున్నట్లు పలు అంతర్జాతీయ విరీడియాలో కథనాలు వస్తున్నాయి.



తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మరోవైపు, మయన్మార్‌లోనూ అనేక భవనాలు ధ్వంసమైనట్లు- తెలిసింది. పలు రహదారులపై చీలికలు ఏర్పడ్డాయి. అయితే.. భూకంపం కారణంగా ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ భూకంప ప్రభావం ఆగ్నేయాసియా దేశాలపైనా కన్పించింది. భారత్‌లోని కోల్‌కతా, ఇంఫాల్, మేఘాలయలో స్వల్పంగా ప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మేఘాలయ ఈస్ట్‌గారో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. బంగ్లాదేశ్‌లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది.

## భూకంప బాధిత దేశాలకు అండ

న్యూఢిల్లీ మార్చి 28(నిఘా న్యూస్) భారీ భూ ప్రకంపనలతో బ్యాంకాక్, మయన్మార్ వణికిపోయాయి. రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో ప్రకంపనలు రావడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. భయంతో జనాలు బయటకు పరుగులు తీశారు. పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కూలిపోయాయి. అయితే ఈ ఘటనలో భారీగానే ప్రాణనష్టం జరిగి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక థాయిలాండ్ ప్రధాని అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే శుక్రవారం చోటుచేసుకున్న భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హావిరీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. సాధ్యమైన అన్ని సహాయాలను అందించడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. ఇదిలా ఉంటే భారత్‌లోనూ భూప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోద్కెనట్లు-గా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ సహా కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అస్సాం, పాట్నాలో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో భయంతో విద్యార్థులు, అధ్యాపకులు క్లాస్ రూమ్‌లోంచి బయటకు వచ్చేశారు. అలాగే అధికారులు కూడా కార్యాలయాల్లోంచి ఇళ్లకు వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ విరీడియాలో వైరల్ అవుతున్నాయి.



## కేంద్ర ఉద్యోగులకు రెండు శాతం డీఏ పెంపు

న్యూఢిల్లీ మార్చి 28 (నిఘా న్యూస్): కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూల్కె ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53 శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటి మందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రస్తుతం ఏడవ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీత భత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూల్కెల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా, బకాయిలతో కలిపి జనవరి, జూల్కె నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ మూడు శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

## నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ కట్టొద్దు

మొదటి పేజీ తరువాయి...

ఆదేశించినట్టు పేర్కొంది. జస్టిస్ వర్మపై ఆరోపణల దుమారం నేపథ్యంలో ఆయనను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే ఈ నిర్ణయంతో అలబాహాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విభేదించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుతో సహా దేశంలోని ఏ కోర్టుకు బదిలీ చేయరాదని, ఆయనపై ఉన్న అభియోగాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, అభిశంసన చేపట్టాలని, ఆయన పాత కేసుల్లో తీర్పులను కూడా తిరగదోడాలని హైకోర్ట్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

## ఏపీ సీఎం చంద్రబాబు అలా మాట్లాడటం విడ్డూరం

మొదటి పేజీ తరువాయి...

దృష్టి పెట్టాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ఉందని, ఎక్కువ హామీలు ఇవ్వడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. గతం కంటే సజావుగా అసెంబ్లీ జరిగిందని కూనంనేని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కంటే సజావుగా అసెంబ్లీ సమావేశాలు జరిగాయన్నారు. అందరికీ మాట్లాడే అవకాశం లభించిందని, గతంలో మాట్లాడే వారిని మార్షల్స్‌తో బయటకు పంపించే వారని విమర్శించారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.. అందరికీ అవకాశం ఇస్తున్నారని చెప్పారు. తాను టూరిజం డెవలప్మెంట్ చేయాలని చేసిన మాటలను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వక్రీకరించారని ఆరోపించారు. ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడం వల్ల టూరిజం ద్వారా నిధులు సమకూరుతాయని తాను చెప్పానని అన్నారు. కానీ చంద్రబాబు ఏ ఇజం లేదు.. టూరిజం మాత్రమే ఉందని 30 ఏళ్ల క్రితం చెప్పానని.. ఇప్పుడు కమ్యూనిస్టులు కూడా ఒప్పుకున్నారని మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు. ప్రజలు ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుందని అన్నారు.

## పాలమూరు ఎత్తిపోతలకు... జాతీయ హెూదా ఇవ్వలేం

### లిఖిత పూర్వకంగా తేల్చి చెప్పిన కేంద్ర ప్రభుత్వం

హైదరాబాద్ మార్చి 28 (నిఘా న్యూస్) పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్ 2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్రజలశక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

## బెట్టింగ్ యాప్స్... నిర్మూలనకు చట్ట సవరణ!

### సీఎంఓ సమావేశంలో సజ్జనార్‌కు కీలక బాధ్యతలు..?

హైదరాబాద్ మార్చి 28(నిఘా న్యూస్) బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కొందరు సెలబ్రిటీలను పోలీసులు విచారించారు. అయితే ఇలా చేయడం ద్వారా బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిర్మూలించ లేమని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్)ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఈ క్రమంలో ఆర్టిసి ఎండి సజ్జనార్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే టాక్ వినిపిస్తోంది. సిట్ గురించి అసెంబ్లీలో ప్రకటన చేసే ముందు సిఎం ఓ సమావేశం నిర్వహించారు. శాసనసభ లోని ఆయన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిజిపి జితేందర్, డిజి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కమీషనర్ సివి ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డ్కెరక్టర్ శిఖా గోయల్‌తో పాటు సజ్జనార్ కూడా పాల్గొన్నారు. దీంతో ఈ సిట్ ఏర్పాటులో సజ్జనార్‌కి కూడా కీలక బాధ్యతలు అప్పగిస్తారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.


## భారత సముద్ర వాణిజ్యానికి కొత్త దిశ

### తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి

న్యూఢిల్లీ మార్చి 28(నిఘా న్యూస్): భారతదేశ సముద్ర వాణిజ్య వ్యవస్థను ఆధునికీకరించి, సమర్థవంతంగా రూపొందించేందుకు. క్యారేజ్ ఆఫ్ గూడ్స్ బై సీ బిల్ - 2024 కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బిల్లుపై జరిగిన చర్చలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈ చట్టం మన దేశ సముద్ర రవాణా వ్యవస్థను ఆధునికీకరించేందుకు ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. బిల్లులోని ముఖ్యాంశాలను ప్రస్తావిస్తూ భారతదేశపు ఏదైనా పోర్ట్ నుండి దేశీయంగా, అంతర్జాతీయంగా సరుకు రవాణాకు ఈ నిబంధనలు వర్తించనున్నాయని, ఇది అంతర్జాతీయ వాణిజ్య పోటీ సామర్థ్యాన్ని పెంచుతుందని తెలిపారు. సముద్ర ప్రయాణానికి తగిన విధంగా ఉండాలనే తప్పనిసరి బాధ్యతను తొలగించడం ద్వారా, నౌకాశ్రయదారుల, ఆపరేటర్ల బాధ్యతల మధ్య సమతుల్యత ఏర్పడుతుందని తెలిపారు. అలాగే బల్క్ కార్గో మూల్యాంకనం ప్రామాణికంగా ఉండేందుకు వీలుగా నిబంధనలు రూపొందించబడ్డాయని తెలిపారు. ఇది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పోర్టుల వృద్ధికి సహాయపడుతుందని, తద్వారా 110 మిలియన్ టన్నుల అదనపు కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ బిల్లు ద్వారా మారిటైమ్ నిబంధనల్లో అంతర్జాతీయ మార్పులకు అనుగుణంగా మార్పులు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇవ్వబడిందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బిల్లును సులభంగా అమలు చేసేలా అవసరమైన సవరణలు చేయడానికి అధికారాన్ని కల్పిస్తుందని తెలిపారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన కొత్త పోర్టుల వలన, ఓడరేవు ఆధారిత పారిశ్రామిక కార్యకలాపాలను విస్తరిస్తున్నందున ఇది ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. 1925 నాటి భారతీయ సముద్ర రవాణా చట్టాన్ని రద్దు చేసి,కొత్త చట్టానికి మార్గం సుగమం చేయబడిందని తెలిపారు. ప్రదానంగా సరుకు రవాణా నౌకలు ప్రయాణానికి పూర్తి స్థాయిలో సరిపోవాలని నిర్ధారించే నిబంధన లేకపోవడం షిప్పర్స్‌కు సమస్యగా మారవచ్చని అన్నారు. ప్రత్యేక ఒప్పందాల ద్వారా చిన్న షిప్పింగ్ కంపెనీల హక్కుల రక్షణలో అన్యాయం జరిగే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువ అధికారాలను కల్పించడం వల్ల అనిశ్చితి తలెత్తే ప్రమాదం ఉందని తెలియజేశారు. నష్టపరిహారం విషయంలో నౌకా యజమానుల నిర్లక్ష్య నిర్ధారణకు స్పష్టమైన మార్గదర్శకాలు అవసరమని తెలిపారు. ఈ సూచనలను పరిగణనలోకి తీసుకొని,ఈ బిల్లును మరింత బలంగా తీర్చిదిద్దాలని కోరుతూ, భారత సముద్ర రవాణా రంగాన్ని ఆధునికీకరించే ఈ చట్టానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు తెలియజేశారు.

## ప్రపంచ స్థాయిలో భారతీయులే ... సంపద సృష్టికర్తలు

మొదటి పేజీ తరువాయి...



తెలిపారు. బ్రిటిష్ వారు దేశం నుంచి అంతా తీసుకెళ్లారని, ఒక్క ఇంగ్లీష్ భాషను మనకు వదిలేశారన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగం బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యంగా ఉండేదన్నారు. సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థలు వచ్చాయన్నారు. కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేట్ సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని సీఎం తెలిపారు. బిల్‌గేట్స్‌ను మొదట నేను కలుస్తానని అడిగినప్పుడు రాజకీయ నేతలతో నాకు సంబంధం లేదని ఆయన అన్నారు. నేను ఆయన్ను ఒప్పించి అపాయింట్ మెంట్ తీసుకున్నా. బిల్‌గేట్స్‌తో నేను 45 నిమిషాలు మాట్లాడాను. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్‌ను నెలకొల్పాలని కోరాను. ఇప్పుడు అదే మైక్రో సాఫ్ట్ సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారని తెలిపారు. కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంటోందన్నారు. 2014లో భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉంటే, ఇప్పుడు ఐదో స్థానానికి చేరిందన్నారు. మనమంతా కృషిచేస్తే త్వరలోనే ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని వెల్లడిరచారు. భారత్‌కు ఉన్న వరం జనాభా అని, డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్య ఎదుర్కొంటున్నాయన్నారు. భారత్‌కు మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్యే లేదన్నారు. అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం అమెరికన్ ఇండియన్లదే అని చెప్పారు. అమెరికాలో ఖరీద్కెన ప్రాంతాల్లోకి వెళ్లి తెలుగు, తమిళంలో పిలిస్తే చాలా మంది పోగవుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## టన్నెల్‌లో మరో మృత దేహం

### ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి నేటికీ ఐదు వారాలు

నాగర్ కర్నూల్ మార్చి 28 (నిఘా న్యూస్) ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు సొరంగంలో కూలిన మట్టిలో చిక్కుకుపోయి నేటికీ ఐదు వారాలు గడిచి పోయింది. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్, క్యాడవార్ డాగ్స్ వంటి రెస్క్యూ టీంలు దాదాపు 600 మంది, మూడు షిఫ్టుల్లో నిరంతరాయంగా సహాయక చర్యలు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతుంది. సొరంగంలో కార్మికులపై కూలిన మట్టిని తొలగించేందుకు రెస్క్యూ టీంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఉబికి వస్తున్న ఊట నీటితో సొరంగమంతా బురద మయంగా మారడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తుంది. కార్మికుల మృత దేహాలను గుర్తించేందుకు అడ్డుగా ఉన్న బోరింగ్ మిషన్‌ను కటింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు లోకో ట్రెన్ ద్వారా శకలాలను బయటకు పంపిస్తున్నారు. ఇటీవల లభ్యమైన మనోజ్ కుమార్ మృత దేహానికి సమీపంలో మరో డెడ్ బాడీ ఉన్నట్లు గుర్తించిన రెస్క్యూ బృందాలు బయటకు తీసేందుకు శ్రమిస్తున్నాయి. కార్మికులకుపై పడిన బురద మట్టి, సున్నం మట్టి బిగుసుకు పోవడంతో మట్టిని తొలగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కేడవార్ డాగ్స్‌ను తెప్పించి మరోసారి సొరంగంలో పరిశీలించినా దుర్వాసన వల్ల మృత దేహాలను గుర్తించ లేక పోయినట్టు తెలుస్తుంది. శుక్రవారం రెస్క్యూ బృందాలు మరోమారు టన్నెల్లోకి సహాయక చర్యలు చేపట్టేందుకు బయలు దేరాయి. రెస్క్యూ బృందాలు మధ్యాహ్నం తర్వాత బయటకు వచ్చే అవకాశం ఉండడంతో మనోజ్ కుమార్ మృత దేహానికి సమీపంలో ఉన్న మరో వ్యక్తి డెడ్ బాడీ వివరాలు తెలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం ప్రభుత్వం శివశంకర్ అనే ఓ ప్రత్యేక అధికారిని నియమించింది. గత మూడు రోజులుగా ఆయన సమక్షంలోనే రెస్క్యూ బృందాలు సొరంగంలో సహాయక చర్యలు చేపడుతున్నాయి.

## ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

### నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు

అమరావతి మార్చి 28 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల జాతర మొదల్కెంది. 47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటించింది. 47 మార్కెట్ కమిటీల సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయనుంది. ఇక, అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ సైతం చేయనుంది. ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. టీడీపీ త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనుంది. టీడీపీ గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. మహానాడు కంతా అన్ని పదవులు భర్తీ చేయాలని తెలుగు దేశం పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏకంగా 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తొలి జాబితాలో 20 కార్పొరేషన్ల చ్కెర్మన్లతో పాటు మొత్తం 99 మందికి అవకాశం కల్పించారు. రెండో జాబితాలో మొత్తం 59 మందికి అవకాశం కల్పించారు.

## కేటీఆర్ కాదు.. కవితే ఎక్కువ దోచుకున్నది

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర వ్యాఖ్యలు

హైదరాబాద్ మార్చి 28(నిఘా న్యూస్) తెలంగాణను కల్వకుంట్ల కుటుంబం పోటీ పడి మరీ దోచుకుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై కవిత చేసిన వ్యాఖ్యలకు బల్మూరి వెంకట్ కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో ఉండి జీతం తీసుకుంటున్నారు.. సీఎం రేవంత్ రెడ్డి 24 గంటలు చిత్తశుద్ధితో రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు.. ఇదరికీ చాలా తేడా ఉందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలని.. మాట అనేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని హితవు పలికారు. గతంలో కేటీఆర్, హరీష్ రావులు అధికారులపై దాడులు చేసిన విషయాన్ని మర్చిపోయారా? అని కవితను ప్రశ్నించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని కేటీఆర్ కంటే ఎక్కువ కవితే దోచుకున్నదని ఆరోపించారు.

కాగా, అంతకుముందు కవిత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ(%జశీఅస్త్రతీవం ్ఖుతీ్వ%) అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఇకనైనా నిజాలు మాట్లాడాలని సూచించారు. కాంగ్రెస్ తాము ఇన్నాళ్లు చెప్పినవి అబద్ధాలు అని ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని అన్నారు. రాష్ట్రం అప్పులు మొత్తం రూ.4.42 లక్షలుగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ.8 లక్షల కోట్లు అప్పులున్నాయని దష్ప్రచారం చేస్తున్నారని కవిత విమర్శించారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన బల్మూరి వెంకట్.. బీఆర్ఎస్ ముఖ్య నేతలపై విమర్శలు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఇకనైనా నిజాలు మాట్లాడాలి



మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ నేతల తప్పులు బయటపడ్డాయని అన్నారు. రాష్ట్రం అప్పులు మొత్తం రూ.4.42 లక్షలుగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ.8 లక్షల కోట్లు అప్పులున్నాయని దష్ప్రచారం చేస్తున్నారని కవిత విమర్శించారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు. అబద్ధాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని సూచించారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని, స్వయంగా ఇరిగేషన్ మంత్రి మండలిలో ఈ విషయం చెప్పారని అన్నారు.

'నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా..?' అని కవిత ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని చెప్పారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరుగుతుందని ఆమె తెలిపారు. మహాకుంభమేళా తరహాలో సభను నిర్వహిస్తామని అన్నారు. ఇరవై ఐదు వసంతాల బీఆర్ఎస్ పార్టీ ఉత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కవిత పిలుపునిచ్చారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ప్రజల గొంతుకగా వ్యవహరించిందని అన్నారు. సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించామని, అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టామని కవిత చెప్పారు. ప్రజలు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల సమస్యలపై గళమెత్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలిపామని గుర్తుచేశారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై తాము చేసిన పోరాటానికి ప్రభుత్వం దిగొచ్చిందని, ఎప్పటికప్పుడు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని చెప్పారు. ప్రకటించిన విధంగా సీఎం ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేసేవరకు తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కవిత అన్నారు. ఈ మండలి సమావేశాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని, ఈ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయని తెలిపారు. ఆ బిల్లుల ఆమోదానికి బీఆర్ఎస్ పార్టీ కృషి ఫలితం ఎంతో ఉందన్నారు. అసెంబ్లీ సాక్షిగా మహిళలను ఉద్దేశించి పరుష పదజాలంతో ముఖ్యమంత్రి అసభ్యంగా మాట్లాడారని, ఆ వ్యాఖ్యలు ఆయన చరిత్రలో మరకగా ఉండిపోతాయని అన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని ముస్లింల నిరసన



**పీలేరు, మార్చి 28 (నిఘా న్యూస్):** అల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు, వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అన్నమయ్య జిల్లా, పీలేరు పట్టణంలోని అన్ని మసీదుల్లో శుక్రవారం నల్ల రిబ్బన్లతో ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింల హక్కులకు తీవ్ర నష్టం కలగనుందని, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ఇది ప్రమాదకరమని పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి చెందినవని, వాటిపై ఏ విధమైన ప్రభుత్వ జోక్యం సహించబోమని స్పష్టం చేశారు. ఈ బిల్లుతో ముస్లిం మైనారిటీ హక్కులు హరించి పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జామియా మస్జిద్ ముత్తవల్లి అల్లాఉద్దీన్, హజరత్ ముక్తి, అబ్దుల్లా, షేక్ షాకీర్, ఆబిద్, ఉబేదుల్లా, దావుద్, ఖాజా, పెద్ద సంఖ్యలో రాజకీయర హితంగా ముస్లిం యువత, ఆటో డ్రైవర్లు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో ఇఫ్తార్ విందు



**మల్లాపూర్, మార్చి 28 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ ఫేస్–2 లోని మస్జీద్–ఈ–మొహమ్మదీయ లో పవిత్ర రంజాన్ ఉపవాస దీక్ష కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందుకి గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని శాంతియుత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని ముస్లిం సోదరులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, సొసైటీ సభ్యులు, ఉప్పల్ కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ ఎంఏ.ముజీబ్ ,మల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతూరి రాజు గౌడ్, ఎం.శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు జోష్ విక్టర్, జాయింట్ సెక్రటరీ వి.శ్రీనివాస్, అజీమ్, రఘు, సాయి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహం చేసుకున్న జంటలకు చెక్కులు పంపిణీ



**నాచారం, మార్చ్ 28 (నిఘా న్యూస్):** కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ఫిక్స్ డ్ డిపాజిట్ చెక్కును లబ్ధిదారులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి అందజేశారు. నాచారం డివిజన్ ఎర్ర గుంట కి చెందిన విజయ్ కుమార్, లక్ష్మీ, వెంకటేష్, శ్రీదేవి కులాంతర వివాహం చేసుకున్నారు.ఇద్దరు జంటలకు షెడ్యూల్డ్ కులాల నుండి మంజూరు ఐన 2.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కులాంతర వివాహం చేసుకున్న ఇరువురికి జంటలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కులాలు మతాలు పక్కన పెట్టి ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జన్ శేఖర్, ఏ ఎస్ డబ్ల్యూ ఓ షెడ్యూల్ క్యాస్ట్ డిపార్ట్మెంట్ పాండు తదితరులు పాల్గొన్నారు.


## స్నేహితురాలి జ్ఞాపకార్థం అన్నదానం



**మల్కాజిగిరి, మార్చి 28 (నిఘా న్యూస్):** తమ తోటి స్నేహితురాలు శర్వాణి జ్ఞాపకార్థం శుక్రవారం మల్కాజిగిరికి చెందిన తోటి స్నేహితురాళ్లు అలేఖ్య, సాహితి, శివానిలు ఆనంద్ బాగ్ లోని అపరాజిత సేవా సమితి ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న బాలికల మధ్య జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. బాలికలచే కేకులు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలికలకు అన్నదానం నిర్వహించి,తమ స్నేహితురాలి జ్ఞాపకార్థంగా మంచినీటి బాటిల్స్ ను అందజేశారు. తమ స్నేహితురాలు తమ మధ్యన లేకున్నా, ఆమె పుట్టినరోజు వేడుకలను చిన్నారుల మధ్య జరపడం తమకెంతో సంతృప్తి నిచ్చిందని వారు తెలిపారు.

# మహానగరంలో.. 100 కోట్ల బెగ్గర్ మాఫియా

- **వృద్ధులు, మహిళలు చిన్నపిల్లలతో బిక్షాటన**
- **ఏటా దాదాపు రూ.100 కోట్ల మేర అక్రమ వసూళ్లు.?**
- **పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం, అధికార యత్రాంగం**



**అంబర్ పేట, మార్చ్ 28 (నిఘా న్యూస్):** మెట్రో పాలిటన్ నగరాల తరహాలోనే హైదరాబాద్ మహానగరంలో బెగ్గింగ్ మాఫియా రెచ్చిపోతుందనే ఆరోపణలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. గతంలో కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఈ బెగ్గింగ్ మాఫియా ప్రస్తుతం గ్రేటర్ వ్యాప్తంగా విస్తరించింది. ఈ మాఫియా వృద్ధులు, మహిళలు,చిన్న పిల్లలు, వికలాంగులతో బిక్షాటన చేయిస్తూ కోట్లాది రూపాయలు దండుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా నగరంలోని ప్రధాన కూడళు ,,బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, షాపింగ్ మాల్స్ పరిసరాల్లో వారితో బిక్షాటన చేయిస్తోంది. నగరంలో పాటు పక్క జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి వృద్ధులు, మహిళలను, పిల్లలను మాఫియా ఇక్కడకు తీసుకుని వచ్చి వారితో బిక్షాటన చేయిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో దాదాపు 15 వేల మంది వరకు యాచకులు ఉన్నట్లు అంచనా. మిగితా వారంతా యాచక కూలీలని తెలుస్తోంది. మాఫియా ఆదేశాల మేరకు వృద్ధులు, మహిళలు, పిల్లలు ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలోని ప్రధాన కూడళ్లలో, వీధుల్లో సంచరిస్తూ బిక్షాటన చేసి వసూలైన డబ్బును మాఫియాకు సమర్పించుకోవాల్సి ఉంటుంది. ముఠా సభ్యులు వారికి అప్పగించిన ప్రాంతాన్ని బట్టి రోజుకు రూ.5 వందల నుంచి వెయ్యి రూపాయల వరకు బిక్షాటన చేయాల్సి ఉంటుంది. ముఠా లీడర్లు ఆ సొమ్మును తీసుకుని రోజు రూ.100 నుంచి రూ.200 వరకు యాచకులకు ఇస్తుంటారు. పలు సందర్భాల్లో తమ మాట వినని వారి కాళ్లు, చేతులు విరగొట్టి మరి వారితో బిక్షాటన చేయిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.మరికొందరు అప్పులిచ్చి మరీ వారిని బిక్షాటనలోకి దించుతున్నట్లు తెలుస్తోంది. ఈ విధంగా హైదరాబాద్ నగరంలో బెగ్గింగ్ మాఫియా ఏడాదికి రూ.100 కోట్ల మేర వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు సర్వేల ద్వారా వెల్లడైంది. అలాగే యాచకులుగా పనిచేస్తున్న వారిని ఈ బెగ్గింగ్ మాఫియాలు అసాంఘిక కార్య కలపాలకు వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. సుపారీ దాడుల దగ్గర నుంచి గంజాయి, డ్రగ్స్ విక్రయించడం తదితర పనులను వారితో చేయిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా అన్నెం పున్నెం ఎరుగని పసిపిల్లలను బెగ్గింగ్ మాఫియా నరకయాతనకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. చిన్న పిల్లలు కనిపిస్తే ఎక్కువ డబ్బులు వేస్తారనే ఉద్దేశ్యంతో రెండేళ్లలోపు చిన్నారులను మాఫియా బిక్షాటన సందర్భంగా వినియోగిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి వలస వచ్చే నిరుపేద కుటుంబాలకు( బడుగు జీవులు) మాఫియా వల వేసి వారి పిల్లలను బిక్షాటన కోసం వినియోగించుకుంటున్నాయి. పిల్లలను ఇచ్చినందుకుగాను మాఫియా సభ్యులు రోజు కు రూ.100 వరకు తల్లిదండ్రులకు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా రెండు, మూడు వందల మంది చిన్నారులను తీసుకుని వచ్చి మహిళా యాచకులకు పిల్లలను అప్పగించి బిక్షాటన చేయిస్తున్నారు. నగరంలోని ప్రధాన కూడళ్ళు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, దేవాలయాలు, ఫంక్షన్లు పెళ్లికు శుభకార్యాలు జరిగే ప్రాంతాలకు పిల్లలతో పాటు మహిళలను పంపించి వారితో బిక్షాటన చేయిస్తున్నారు. బిక్షాటన సమయంలో పిల్లలు ఏడవ కుండ నిద్రపోయేందుకు నిద్రలోనే ఉండేలా వారికి నల్లమందు చుక్కలు వేస్తున్నట్లు తెలు స్తోంది. ఇది పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మహిళ యాచకులు ఈ పిల్లలను చూపుతూ బిక్షాటన చేస్తుండడంతో, వృద్ధులను చూసి చాలమందికి దయకలిగి వారికి డబ్బులు వేస్తున్నారు. అలాగే బెగ్గింగ్ మాఫియా వికలాంగు లను సైతం బిక్షాటనకు వినియోగిస్తోంది.



నగరంలోని చాదర్ ఘాట్, ఎంజె మార్కెట్, నాంపల్లి, రవీంద్ర భారతి, లైబ్రెరీ, ఖైరతాబాద్, పంజాగుట్ట, లకడికాపూల్, సికింద్రాబాద్,రాణిగంజ్, ప్యాట్నీ, ప్యారడైజ్, జూబ్లీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లోని ప్రధాన కూడళ్లలో బెగ్గింగ్ మాఫియా బిక్షటన చేయిస్తుంది. పునరావాస చర్యలేవి..? రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్న హైదరాబాద్ మహా నగరంలో బెగ్గింగ్ మాఫియాను పూర్తిగా నిర్మూలించలేపోతున్నారనే ఆరోపణలున్నాయి. బెగ్గింగ్ ఫ్రీ సిటీగా నగరాన్ని తీర్చిదిద్దడంతో భాగంగా జీహెచ్ఎంసీ, జైళ్ల శాఖ, ట్రాఫిక్ విభాగాలు గతంలో యాచకులకు పునరావాసం కల్పించాయి. అప్పట్లో నగర వ్యాప్తంగా యాచకులను అధికారులు పట్టుకుని జైళ్లకు తరలించి వారికి బట్టలు ఇచ్చి అన్నపానీయాలు అందించారు. కొద్ది కాలం పాటు ఈ పునరావాస కార్యక్రమాలు బాగానే కొనసాగిన ఆ తరు వాత అధికారులు పట్టించుకోవడం మానివేశారు. ఇప్పకైనా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని నగరవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముస్లింల హక్కులను హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### ఇన్సాఫ్ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా తన్జీమ్

**ఖమ్మం, మార్చి 28 (నిఘా న్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ నిజాంపేటలో షేక్ యాకూబ్ అధ్యక్షతన తన్జీమ్ – ఇన్సాఫ్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో షేక్ సైదా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ పర్వదినం సంధర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చే తోఫా, ఇవ్వకుండా ముస్లింలకు అన్యాయం చేసిందని విమర్శించారు. ఇమామ్ లకు, మౌజంలకు ఇచ్చే జీతాలు పేద ముస్లింలకు ప్రతి సంవత్సరం ఇచ్చే తోఫాను ఇవ్వకుండా ముస్లింల పట్ల చిన్న చూపు చూస్తుందని, ముస్లిం లను కేవలం ఓటు బ్యాంకు కేవలం వాడుకుని కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత వారిని పట్టించుకోవటం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును దేశవ్యాప్తంగా ముస్లింలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ముస్లింల ఆస్తులను కేంద్ర ప్రభుత్వం లాక్కోవటానికి ప్రయత్నిస్తుందని, ముస్లింలందరు ఒకే



తాటిపైకి వచ్చి కేంద్ర, రాష్ట్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు చెయ్యాలని, కేంద్రప్రభుత్వం ప్రవేశపట్టిన వక్ఫ్ సవరణ బిల్లు భారత రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకంగా వుందని విమర్శించారు. ఈ సమావేశంలో సమద్, జానీ, అస్లాం, షెక్.యూసూబ్ షేక్. రషీద్, గౌస్ మీయా, నీయాం, ఆదితర ముస్లిం సంఘం నాయకులు పాల్గొన్నారు.

## భగవన్నామ స్మరణ ముక్తికి సోపానం

- **టీటీడీ కర్నూలు ఇంచార్జ్ డా.మల్లు వేంకటరెడ్డి**
- **గోపూజతో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**

**బనగానపల్లె, మార్చి 28 (నిఘా న్యూస్):** భగవన్నామ స్మరణ ముక్తికి సోపానమని, సకల కలుషితాలనుండి దూరం చేస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, కొలిమిగుండ్ల మండలం, రాఘవరాజు పల్లె గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు గత రోజులుగా జరుగుతున్న ధార్మిక



కార్యక్రమాల ముగింపు సందర్భంగా శుక్రవారం గోపూజ, కుంకుమార్చన, హెూమము నిర్వహించారు. గత మూడు రోజులపాటు స్థానిక భజన మండలిచే భజనలు, గీతాప్రచారకులు జయ దేవానంద స్వామి ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎ.ఎరికెల రెడ్డి, ఎ.ఆదిరెడ్డి, ఎ.నారాయణ రెడ్డి, ఎ.గంగిరెడ్డి, ఎ.సాయి ప్రతాప్ రెడ్డి, బి. రాంబాబు, బి.రఘురామయ్య, బి.దస్తగిరి, ఎస్.శివాంజనేయులు, ఒ.రామసుబ్బయ్య, ఎ.భాస్కర్ రెడ్డి, ఎ.బాల నాగిరెడ్డి, ఎ.వెంకట్రామిరెడ్డి, ఒ.వెంకట సుబ్బయ్య, ఎస్.రామ్ కుమార్, టి.శ్రీనివాసులు, బి.బాల భూషణ్, ఎం.శ్రీనివాసులు, ఒ.శ్రీనివాసులు, యం.గోపాల్ రెడ్డి, ఎ.జనార్ధన్ రెడ్డి, ఒ.వెంకట ప్రసాద్, ఒ.రమేష్, అంబటి రమాదేవి, వెంకట నారాయణమ్మ, ఎ.భారతి, జె.జయమ్మ, ఎ.పద్మ లక్ష్మి, పి.లక్ష్మీ, ఎస్.సావిత్రమ్మ, యం.రామలక్ష్మమ్మ, ఎ.సరోజ, బి.రాజేష్, ధర్మ ప్రచారకులు అంబటి చంద్రశేఖర్ రెడ్డి, రాముడు నాయక్ తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


## భగవన్నామ స్మరణ ముక్తికి సోపానం





- **టీటీడీ కర్నూలు ఇంచార్జ్ డా.మల్లు వేంకటరెడ్డి**
- **గోపూజతో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**

**బనగానపల్లె, మార్చి 28 (నిఘా న్యూస్):** భగవన్నామ స్మరణ ముక్తికి సోపానమని, సకల కలుషితాలనుండి దూరం చేస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, కొలిమిగుండ్ల మండలం, రాఘవరాజు పల్లె గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు గత రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా శుక్రవారం గోపూజ, కుంకుమార్చన, హెూమము నిర్వహించారు. గత మూడు రోజులపాటు స్థానిక భజన మండలిచే భజనలు, గీతాప్రచారకులు జయ దేవానంద స్వామి ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎ.ఎరికెల రెడ్డి, ఎ.ఆదిరెడ్డి, ఎ.నారాయణ రెడ్డి, ఎ.గంగిరెడ్డి, ఎ.సాయి ప్రతాప్ రెడ్డి, బి. రాంబాబు, బి.రఘురామయ్య, బి.దస్తగిరి, ఎస్.శివాంజనేయులు, ఒ.రామసుబ్బయ్య, ఎ.భాస్కర్ రెడ్డి, ఎ.బాల నాగిరెడ్డి, ఎ.వెంకట్రామిరెడ్డి, ఒ.వెంకట సుబ్బయ్య, ఎస్.రామ్ కుమార్, టి.శ్రీనివాసులు, బి.బాల భూషణ్, ఎం.శ్రీనివాసులు, ఒ.శ్రీనివాసులు, యం.గోపాల్ రెడ్డి, ఎ.జనార్ధన్ రెడ్డి, ఒ వెంకట ప్రసాద్, ఒ.రమేష్, అంబటి రమాదేవి, వెంకట నారాయణమ్మ, ఎ.భారతి, జె.జయమ్మ,ఎ. పద్మ లక్ష్మి , పి.లక్ష్మీ, ఎస్.సావిత్రమ్మ, యం.రామలక్ష్మమ్మ, ఎ.సరోజ, బి.రాజేష్, ధర్మ ప్రచారకులు అంబటి చంద్రశేఖర్ రెడ్డి, రాముడు నాయక్ తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


## చిలుకా నగర్ లో ఇఫ్తార్ విందు



**చిలుకా నగర్, మార్చి 28 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోని మజీద్ ఈ నూర్ ఈ మదీనా అధ్యక్షులు అనిఫ్ బాయ్ వారి కమిటీ సభ్యులు గురువారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు, ప్రత్యేక ప్రార్థనలో చిల్కానగర్ కార్పొరేటర్ గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల్లా కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ఫోటో బాలు, ఎండి.అల్తాఫ్, ఎండి.తయర్ బాయ్, ఎండి.షఫీ, ఎండి.మహమ్మద్, మరియు మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## శ్రీశైలం దర్శించుకున్న కన్నడ భక్తుల కోసం ప్రత్యేక రైలు

### ఎంపీ.డాక్టర్.బైరెడ్డి శబరి



**శ్రీశైలం, మార్చి 28 (నిఘా న్యూస్):** ఉగాది పండుగను పురస్కరించుకొని కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి వందల కిలోమీటర్ల దూరం కాలినడకన కన్నడ, మరాఠి భక్తులు నంద్యాల జిల్లా శ్రీశైల పుణ్య క్షేత్రం చేరుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకొని తిరుగు ప్రయాణ సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు రైలు సౌకర్యం కల్పించినట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలుపుతూ నంద్యాల, మార్కాపూర్ రోడ్ రైల్వేస్టేషన్ మీదుగా 31–మార్చి సోమవారం నడవనున్న, గుంటూరు–హుబ్లి–గుంటూరు ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలును కర్ణాటక, మహారాష్ట్ర వాసులు సద్వినియోగం చేసుకోవాలని, నంద్యాల మీదుగా శ్రీశైలానికి వెళ్లే భక్తులు, తిరుగు ప్రయాణంలో కూడా ఉపయోగించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## ఎల్ ఆర్ ఎస్ గడువును పొడిగించండి



**కీసర, మార్చి 28 (నిఘా న్యూస్):** ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను దృష్టి లో పెట్టుకొని ఎల్ ఆర్ ఎస్ గడువును మరో నెల రోజులు పెంచాలని అల్ ఇండియా ఇందూ స్తాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొట్ల సాయిలు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ఎల్ ఆర్ ఎస్ ఫీజులు ఉపయోగ పడతాయని, ఎల్ ఆర్ ఎస్ ల్యాండ్ క్రమబద్ధీకరణ సమయం మరో నెల రోజులు పాటు గడువు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఎఫ్టిఎల్ అని, ప్రొహిబిటేడ్ ల్యాండ్ అని ఇలాంటి తిరకాసులు పెట్టి ఉన్నాయని వాటిని నివృత్తి చేసుకొని దరఖాస్తు పూర్తి చేయాలంటే సమయం పడుతుందని ఆయన వివరించారు.



గోకవరం మండలం గాదెలపాలెం గ్రామానికి చెందిన జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గళ్ళ రామచంద్రరావు అస్వస్థతకు గురైనారు. ఈ సందర్భంగా రామును శుక్రవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పరామర్శించారు. ఆయన వెంట జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు, కన్నబాబు, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, గునిపే భరత్, మడపాక అప్పన్నదొర,నాగం వెంకటపతి, ఈది అశోక్, బసవ చిన్న బాబు, గె ద్దం బాబు, దిండి రాజు, మండిగ గంగాధర్, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

*-గోకవరం, మార్చి 28 (నిఘా న్యూస్):*

## జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా భరత్ బాబు



**గోకవరం, మార్చి 28 (నిఘా న్యూస్):** జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా గోకవరం మండలం కామరాజుపేట గ్రామానికి చెందిన రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు అడపా భరత్ బాబును ప్రభుత్వం నియమించింది. ఆయన గోకవరం మండలంలో గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి సేవలందిస్తున్నారు. గోకవరం మండలం జడ్పిటిసి సభ్యుడిగా తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు విధేయుడుగా మంచి పేరున్న భరత్ బాబు మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైనందుకు పలువురు నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారత్ బాబు మాట్లాడుతూ నాపై నమ్మకంతో మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## న్యాయ వాదులకే రక్షణ కరువైంది

### న్యాయవాది ఇజ్రాయిల్ కుటుంబాన్ని పరామర్శించిన సబితా రెడ్డి



**మహేశ్వరం అర్బన్, మార్చి 28 (నిఘా న్యూస్):** న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్న న్యాయవాదులకే రక్షణ కరువైందని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో న్యాయవాది ఇజ్రాయిల్ చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో పనిచేస్తున్న న్యాయవాదులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మంచితనం కోసం అడుగు ముందుకు వేస్తే ప్రాణాన్నే తీసేశారన్నారు. ఇజ్రాయిల్ హత్యను ఘాటుగా ఖండిస్తూ, నిందితునికి కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిని నివారించండి

### అంబర్పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్



**అంబర్ పేట్, మార్చ్ 28 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ డివిజన్ లోని మున్సిపల్ కాలనీలో నెలకొన్న మంచినీటి లోప్రెషర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ జలమండలి అధికారులను కోరారు. ఈ మేరకు డిడి కాలనీ లోని జలమండలి కార్యాలయంలో ఆయన డీజీఎంను కలిసి సమస్యను వివరించి పరిష్కరించాలన్నారు. వేసవి కాలం, ఉగాది, రంజాన్ పండుగలు కూడా ఉండడంతో డివిజన్ లోని అన్ని ప్రాంతాల్లో కూడా మంచినీరు లో ప్రెషర్ లేకుండా చూడాలని ఆయన కోరారు. ప్రజలకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగు సతీష్ గౌడ్,సూరజ్ ముదిరాజ్, సంతోష్ చారి, స్థానిక బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండలో ఇఫ్తార్ విందు



**వలిగొండ, మార్చి 28 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో ముస్లిము సోదరులకు వీరమల్ల లక్ష్మణ్ కులాలకు మతాలకు అతీతంగా ప్రేమ భావాన్ని రూపంలో ముస్లిం సోదరులు పండ్లు ఇవ్వడం జరిగింది. అందరం ఎలాంటి విభేదం లేకుండా కలిసిమెలిసి ఉండాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పులిపలుపుల రాములు హాజీమియా రసూల్ దస్తగీర్ షరీఫ్ తదితరులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ప్రతి ఒక్కరూ స్నేహభావంతో కలిసి మెలిసి ఉండాలని హిందూ, ముస్లిం సోదరులుకోరారు.

# నీటి నిలువలను కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలి

### ఉప్పల్ కార్పొరేటర్ రజితా రెడ్డి

### సేవ్ వాటర్.. సేవ్ లైఫ్ అందరి నినాదం కావాలి



**ఉప్పల్, మార్చి 28 (నిఘా న్యూస్):** నీటి నిలువలను కాపాడుతేనే భవిష్యత్ తరాలకు నీటిని అందించిన వారిగా మిగులుతామని ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి పేర్కొన్నారు. నీరు అనేది భవిష్యత్తులో అత్యంత విలువైనదిగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. నీటిని ఎంత పొదుపుగా మనం వాడుకుంటే., భవిష్యత్ తరాలకు అంత నీటిని అందించిన వారిగా చరిత్రలో మిగిలి పోతామన్నారు. వరల్డ్ వాటర్ డే ను పురస్కరించుకొని కార్పొరేటర్, వాటర్ వర్క్స్ అధికారులు ఉప్పల్ లోని కచ్చేరి ప్రభుత్వ పాఠశాలలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. సేవ్ వాటర్.. సేవ్ లైఫ్ అనేది అందరి నినాదం కావాలన్నారు. భూమి పైన గాలి ఎంత ముఖ్యమో నీరు కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ నీటి నిల్వలు కాపాడుకునే విషయంలో ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారి డీజీఎం రజనీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, పాలడుగు లక్ష్మణ్, సోమ్ బాలమణి, నాగారం వెంకటేష్, మాసెట్టి రాఘవేంద్ర, పూజారి హనుమంతు, మధు చారి, ముదిగొండ రవి, మంద సుమన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,హరి యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్, గిరి ముదిరాజ్, బాబి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో పేదలకు ఊరట



**ఖమ్మం, మార్చి 28 (నిఘా న్యూస్):** సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించు కోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్,తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగింది.ఖమ్మం రూరల్ మండలంలో 31మంది లబ్ధిదారులకు రూ.9,33,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలంలో 24మంది లబ్దిదారులకు రూ. 5,91,500 విలువ చేసే చెక్కులను అందించారు.ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం వక్తలు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నా రన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్ది మల్లా రెడ్డి, నాగండ్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు బెల్లం శీను, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు జడల నగేష్ గౌడ్, కర్లపూడి భద్రకాళి, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, సుధాకర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, తాటికొండ కిరణ్, మెండె వెంకటేష్ యాదవ్, రానేరు యాదగిరి, రానేరు మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరీక్షలతోనే మాతా శిశు ఆరోగ్యం పదిలం

### ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్.సునీత



**హైదరాబాద్, మార్చి 28 (నిఘా న్యూస్):** మహిళలు గర్భం దాల్చిన వెంటనే డాక్టర్లను సంప్రదించడం శ్రేయస్కరమని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సునీత వెల్లడించారు. డాక్టర్ల సూచనల ప్రకారం గర్భాధారణ (ప్రెగ్నెన్సీ టెస్ట్) చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నగరంలోని అమీర్ పేట్ పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావు ఫ్, ఆర్ ఎం ఓ డాక్టర్ వినాయక్ ఆధ్వర్యంలో మహిళలకు, బాలికలకు, గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు గర్భధారణ నిర్ధారణ అయితే రక్త పరీక్షలు,స్కానింగ్ పరీక్షలతో పిండం ఆరోగ్యం తెలుస్తుందని పరీక్షల ఆవశ్యకత పేర్కొన్నారు. రక్త పరీక్షల్లో రక్తహీనత, థైరాయిడ్, తదితర అనారోగ్య సమస్యలు ఉంటే తెలుస్తుందని తెలిపారు. పరీక్షల ఫలితాలను బట్టి వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. మూడవ నెలలో 11, 13వ వారాల మధ్య ఎన్.టి. స్కాన్, పరీక్షలు, 20వ వారంలో టీ.ఫా స్కానింగ్ పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలని సూచించారు. ఈ రెండు స్కాన్లతో పిండం ఆరోగ్యం, అవయవాల లోపాలు తెలుస్తాయని స్పష్టం చేశారు. 7వ, 8వ నెలలో ప్రతి 15 రోజులకు ఒకసారి సంబంధిత డాక్టర్లను సంప్రదించడం అవసరం అన్నారు. 9వ నెల మొదలైనప్పటి నుంచి ప్రసవం వరకు ప్రతి వారం సంబంధిత డాక్టర్లను సంప్రదించడం ఉంటుందని వెల్లడించారు. 7వ నెలలో, 9వ నెలలో గ్రోత్ స్కాన్, రక్త పరీక్షలు చేయించుకోవలసి ఉంటుందని గుర్తు చేశారు. పైన సూచించిన ఆరోగ్య పరీక్షలతో పాటు మూడవ నెల తర్వాత రెండు టీ.టీ. టీకాలు తీసుకోవాలి. టీకాల మధ్య కనీసం ఆరు వారాల వ్యవధి ఉండాలని సూచించారు. దీంతోపాటు గర్భధారణ నిర్ధారణ అయినప్పటి నుండి గర్భిణీ స్త్రీలు ఫోలిక్ యాసిడ్ మాత్రలు, ఐరన్ మాత్రులు, కాల్షియం మాత్రలు తప్పనిసరి వాడాలని సలహా ఇచ్చారు. పోషక విలువలు కలిగిన ఆహారం సమతుల్యంగా, సమయానుసారంగా భుజించాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి నెల గర్భిణీ స్త్రీలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం తో ముందస్తుగా అనారోగ్య సమస్యలు గుర్తించి, తగిన చికిత్స అందించడం జరుగుతుందని స్పష్టంగా వివరించారు. చిన్న చిన్న అనారోగ్య సమస్యలు ఉంటే ప్రాథమిక చికిత్సతోనే అనారోగ్య సమస్య నయమవుతుందని గర్భిణీ స్త్రీలకు భరోసా కల్పించారు. దీర్ఘకాలిక రోగాలను సైతం అదుపులో ఉంచుకోవడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి సుఖప్రసవం అయ్యేవరకు ఆరోగ్య పరీక్షలు చేసుకుని, మాతా శిశువు ఆరోగ్యం పదిలంగా ఉండేలా కృషి చేస్తారని ఆకాంక్షించారు.

### 10 కోట్ల అంచనాలతో..

# ఆంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణం





**చిలుకానగర్, మార్చి 28 (నిఘా న్యూస్):** హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయం గాయత్రి మాత, ఉప ఆలయముల పున్నరునిర్మాణం పనుల్లో భాగంగా స్లాబ్ వేయడం జరిగిందని ఆలయ కమిటీ ప్రతినిధులు మీడియాకు శుక్రవారం వివరించారు. అత్యంత పురాతనమైన దేవాలయం చిల్కానగర్ లోని ప్రధాన ఆలయం శివాలయం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిర్మాణం పనులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం మొదటి అంతస్తు స్లాబ్ పూర్తి అయ్యింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్లాబ్ కు అవసరమ్మైన ఆర్ఎంసి కాంక్రీట్ అందించారు. చిల్కానగర్ కార్పొరేటర్ స్లాబ్ కు అవసరమ్మైన స్టీల్ ఇచ్చారు. ఆలయ నిర్మాణం కోసం ఎంతోమంది దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇచ్చారు. వారి అందరికీ ఆలయ కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు ఒక కోటి రూపాయల వ్యయంతో మొదటి అంతస్తు స్లాబ్ పనులు పూర్తి అయ్యాయి. ముఖ్యమైన ఘట్టం రాతి కట్టడంతో ఆలయ నిర్మాణం జరుగనున్నది. అందుకు దాదాపు 10 కోట్లు ఖర్చు అంచనా వేశారు. ఈ ఆలయ నిర్మాణం కోసం దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో చిల్కానగర్ లోని ప్రతి గడపకు ఆలయ కమిటీ సభ్యులు వస్తారు. ఆలయకమిటీకి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్, ఆలయ కమిటీ సీనియర్ సభ్యులు గ్రామ పెద్దలు శుంభు ప్రసాద్, బూరుగుల రమేష్ గౌడ్, గోనె అంజయ్య, అమృత్ రావు, ఆడెపు అంజయ్య, జెల్లి మెహన్, దేవసాని బాలచందర్, సిద్ధిరాజు,పి.గౌరయ్య , అంబటి జగదీష్, మొట్టే రమేష్, ఆర్.బలరాం, పాల్వంచ విఠల్ ,దాసరి శ్రీనివాస్, ముక్కల రామకృష్ణ, గోపాల్ రెడ్డి, కొంపల్లి రవీందర్, ఎస్.చంద్రయ్య, కొంపల్లి బాలరాజు, బి.కృష్ణ, కావాలి నర్సింహ్మా, వీరారెడ్డి, ఎన్.రాంచందర్, స్వామి యాదవ్, ఈ. రవీందర్ రెడ్డి, పున్నం రాజు, మధుసూదన్ రెడ్డి, పిట్టల నరేష్, అంజి గౌడ్, పల్లె నర్సింగ్ రావు, పారుపాటి రాంరెడ్డి, విద్యసాగర్, పిట్లల శ్రీరాములు, పైడిపాల సాయిలు, దండు అంజయ్య, వాసు, ఉమేష్ సింగ్, ఎస్. ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ చారి, కొంపల్లి రాజు, మల్లేష్, బొల్లం లక్ష్మణ్, గుర్రాల మల్లేష్, కృష్ణ ముదిరాజ్, మడిపడిగే శ్రీనివాస్, పెరుమాళ్ శివ, సునీల్ నాయక్, యం. శ్రీనివాస్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతులను సత్కరించిన దళిత నేతలు



**జగ్గంపేట, మార్చి 28 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంతో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ కట్టుబడి అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ కార్యనిర్వహ కార్యదర్శి ధారా ఏసురత్నం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలితంగా వర్గీకరణ జరిగింది.దీనికి ఆధ్యుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు మాదిగ, దూలపల్లి వెంకటరమణ మాదిగ, చీకట్ల నాగరాజు మాదిగ, ఆరుగొల్లు పండు మాదిగ, ధారా సుందరావు మాదిగ, మిట్టపల్లి సుధీర్ మాదిగ, ఆకుమర్తి సాల్మన్ రాజ్ మాదిగ, ప్రసాద్ మాదిగ, రంప యర్రంపాలెం సర్పంచ్ బాదంపూడి ప్రకాష్ మాదిగ, గోకవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్త చిట్టిబాబు, వెదురుపాక మాజీ సర్పంచ్ బొట్ట రామకృష్ణ, చీకట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**మహేశ్వరం, మార్చి 28 (నిఘా న్యూస్):** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని మహేశ్వరం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్ అన్నారు. మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామానికి చెందిన కాట్రావత్ రాందాస్ కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చిన 33 వేల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ మండల పరిధిలోని రామచంద్రగూడ గ్రామానికి చెందిన కాట్రావత్ రాందాస్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు అన్నారు. ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆయన తనను సంప్రదిస్తే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దిష్టి తీసుకెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించానన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా రెడ్డి చొరవతో వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ ను అందజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్, జై సంవిధాన్ ను విజయవంతం చేయండి

### ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్



**ములుగు, మార్చి 28 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శనివారం (నేడు) ఉదయం 9 గంటలకు జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ పులి అనిల్ కుమార్ హాజరవుతారని ఈ కార్యక్రమానికి ములుగు జిల్లాలోని రాష్ట్ర, జిల్లా, మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, మండల అధ్యక్షులు, మండల అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు,అభిమానులు సకాలంలో విచ్చేసి విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు



**అనంతగిరి, మార్చి 28 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశానుసారం అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఎం జి ఎన్ ఆర్ ఈ జి యస్ నిధులనుండి ఐదు లక్షల రూపాయల సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి కొండపల్లి వాసు పాచ్చ బాబు నాయక్ గుర్రం వెంకటరెడ్డి దేగ కొండయ్య గ్రామ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు పిఎసిఎస్ డైరెక్టర్ బోడపూడి సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షులు కోటేశ్వరరావు దస్తగిరి కృష్ణ రాజయ్య లక్ష్మీనారాయణ శ్రీనివాసరావు గ్రామ కార్యదర్శి నరేష్ శీను లక్ష్మీనారాయణ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**జగ్గంపేట, మార్చి 28 (నిఘా న్యూస్):** గోకవరం విల్ పవర్ ఇన్స్టిట్యూట్ నుండి ఆరుగురు విద్యార్థులు నవోదయ స్కూల్ కి ఎంపిక అయ్యారు. ఇన్స్టిట్యూట్ అధినేత రంది సత్యనారాయణ ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం ఇర్రిపాక శివ కేశవుల ఆలయం వద్ద నవోదయ స్కూల్ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండ్రపు లక్ష్మణరావు, రంది శ్రీలక్ష్మి, గొర్రెల కృష్ణార్జున, మైలవరపు శ్రీనివాసరావు, మానెం రాజు, కరణం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మొగిలి పాకలో ఇఫ్తార్ విందు



**వలిగొండ, మార్చి 28 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో రంజాన్ పండగ సందర్భంగా ఇఫ్తార్ విందు సంబరాలు మొగిలిపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ముద్దసాని రామచంద్రరెడ్డి పల్సం సతీష్ గౌడ్, మామిడి సత్తిరెడ్డి ఇఫ్తార్ విందు వేడుకలో భాగంగా పండ్లు స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాక అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య యాస అంజిరెడ్డి వి.నరేందర్ చారి ఎం సిద్దయ్య చారి, జె వేంకన్న జె నరసింహ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు ఎం రాంబాబు ఉపాధ్యక్షులు సిహెచ్ మహేశ్, ఎం స్వామి షేక్ లాల్ షేక్ నన్నేమియ షేక్, హైదర్ షేక్, చాంద్ పాష, షేక్ హుస్సేన్, షేక్ మౌలానా, షేక్ సైధుల్ , భజరంగ్ యూత్ సభ్యులు పలువురు ముస్లిం సోదరులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నడం జరిగింది.

## ఎండిన పంటలకు నష్ట పరిహారం ప్రకటించాలి

### ఎకరాకు 25 వేల రూపాయలు ఇవ్వాలి: సిపిఐ



**వలిగొండ, మార్చి 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని దుప్పల్లి గ్రామంలో శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో రైతులు ఎంతో కష్టపడి పంట చేతికి రాకుండా పోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అని అన్నారు వెంటనే రైతులను గుర్తించి ఎండిన పంట పొలాలకు ఎకరాకు 25 వేల నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్లంకి మహేష్, శాఖ కార్యదర్శి కట్ల యాదగిరి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అంబటి అంజయ్య, నరిగె యాదయ్య, మారోజు నరసింహ చారి, కన్నమైన పృథ్వీరాజ్, ఎర్ర కిరణ్, మెట్టు లక్ష్మీనారాయణ, బలగొని రాజు, ఎర్ర వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో ఇఫ్తార్ విందు



**మల్లాపూర్, మార్చి 28 (నిఘా న్యూస్):** మల్లాపూర్ లోని మస్జీద్ ఈ మొహమ్మయడియా వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో ఇఫ్తార్ పార్టీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతూరి రాజు, కోయగూర బాలరాజ్, జానీ భాయ్, ఫాస్సిద్దీన్, ముజీబ్, శ్రీనివాస్, ఎస్ వి. కిట్టు, శ్రీనివాస్ రెడ్డి, జోష్,ఉపేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జయంత్, మల్లు భాయ్, సతీష్, ఫిరోజ్ నాయకులు పాలుగోన్నారు.

# మీర్పేటలో పన్నుల భారం తగ్గించాలి

### బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ




**బాలాపూర్, మార్చ్ 28 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అధికంగా ఉన్న ఇంటి పన్నులను ప్రభుత్వం తగ్గించాలని, పన్నుల భారం నుండి పేద ప్రజలకు ఉపశమనం కల్పించాలని బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి అన్నారు. శుక్రవారం మీర్పేట్ కార్పొరేషన్ ముందు కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో రెండో రోజు ఆమె ముఖ్య అతిథిగా ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోనూ ఎక్కడా లేనివిధంగా మీర్పేట్ ఇంటి పన్నులు ఎందుకు పెంచినట్లు అని ఆమె ప్రశ్నించారు. ఈ నిరాహార దీక్షలో గంగాపురం వెంకట్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్, కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డిలు పాల్గొని మద్దతు తెలిపారు. శనివారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ జాతీయ బీసీ కమీషన్ సభ్యులు తల్లోజి ఆచారి, బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెంట్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, గాజుల మధు, మాజీ కార్పొరేటర్లు ఏ బీమ్రాజ్, లీలా రవి నాయక్, ఇంద్రావత్ రవి నాయక్, కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, గౌరీ శంకర్, జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి, విజయలక్ష్మి రాజు, మమతా ప్రవీణ్, జ్యోతి కిషోర్ జిల్లా నాయకురాలు లత, శ్రీహరిత రెడ్డి, కాసోజు అర్పిత, రజిని, స్థూల ప్రభాకర్, ధ్యాసని, తిరుపతిరెడ్డి, శ్యాంసుందర్, కాశీరాం యాదవ్, విక్కి సాగర్, జగన్ ముదిరాజ్, గోపీనాథ్, సిద్దాల శ్రీనివాస్, శ్రీను నాయక్, గోలి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి బీజేవైఎం నాయకులు రాఘవేందర్ ముదిరాజ్ సత్తయ్య సుధాకర్, వేణుగోపాల్ రెడ్డి, దేవేందర్, కార్తీక్ సాగర్ రవీందర్ రెడ్డి, మనీష్ ముదిరాజ్, వెంకటేష్ రాష్ట్ర, జిల్లా మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

# జై భీమ్, జై సం విధాన్ నినాదాన్ని ప్రజల్లో తీసుకు వెళ్ళండి



### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

**అల్వాల్, మార్చి 28 (నిఘా న్యూస్):** జై బాపు జై భీమ్ జై సం విధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకుని వెళ్ళాలని కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం 133 డివిజన్ బస్ స్టాప్ దగ్గర జై బాపు జై భీమ్, జై సం విధాన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించారు. అనంతరం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున ఖర్గే, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచన మేరకు ప్రజాస్వామ్య పరిరక్ష ణ, మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలకనుగుణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, బీసీ ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు గురించి ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఏ.పహీం, 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, కాంగ్రెస్ ఏ బ్లాక్ అల్వాల్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, బీ బ్లాక్ మల్కాజ్గిరి, కో కన్వీనర్ సిఎల్ యాదగిరి, లక్ష్మీకాంత్ రెడ్డి, 133 డివిజన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, సెక్రెటరి శ్రీశైలం, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

### మాదిగ జేఏసి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రవి మాదిగ



**ఇల్లందు, మార్చి 28 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ 13వ వార్డు కొత్త కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాదిగ జేఏసి. భద్రాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి మాదిగ, ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణలో మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యకు కృతజ్ఞతలు తెలుపుతూ, తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు సముచిత స్థానం కల్పించి,తను అసెంబ్లీలోఎస్సీ వర్గీకరణకు చట్టం చేసినదాని సామాజిక న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, ఎంపి స్థానాలలో మాదిగలకు చట్ట సభలలో అవకాశం కల్పించలేదని, అందుకే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని అన్నారు. హైదరాబాద్ లో ఎమ్మెల్సీ స్థానానికి ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమకారుడు మాదిగ జాతి ఉద్యమ కారుడు తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి రవికి అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ అధ్యక్షులు గుండేటి రాజలింగు మండల గౌరవ అధ్యక్షులు ఇసుకల వెంకన్న నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి

### ములుగు జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్



**ములుగు, మార్చి 28 (నిఘా న్యూస్):** జిల్లా అదన కలెక్టర్ సిహెచ్. మహేందర్ జి శుక్రవారం తన ఛాంబర్లో జిల్లాలో ఉన్న జాతీయ,రాష్ట్ర రహదారుల పై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్డీఓ వెంకటేష్, డిఎస్పి రవీందర్ లతో కలసి రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల పై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో, ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. కాగా జాతీయ రహదారి 163 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని,ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. అంతేకాకుండా ఎక్కువ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీచేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా వాహనాల వేగాన్ని తగ్గించడానికి బారికేట్స్ తో పాటు, డంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని, సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం డి ఎస్పి రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పని చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లి స్టేజీలో.. జూనియర్ కళాశాలను మంజూరు చేయండి

### రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు భామండ్ల రవీందర్



**గన్నేరువరం, మార్చి 28 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండలం, గుండ్లపల్లె స్టేజి గ్రామం దాదాపు 30 గ్రామాలకు అందుబాటులో ఉంటుంది. పదవ తరగతి చదివిన పిల్లలు కాలేజీ కీ కరీంనగర్ పోవడానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బెజ్జంకి కోహెడ కొన్ని గ్రామాలు తిమ్మాపూర్ కొన్ని గ్రామాలు గన్నేరువారం గ్రామాల నుండి కరీంనగర్ కాలేజీకి పోయి రావడానికి కొన్ని గ్రామాలకు 40 కిలోమీటర్ల దూరం వస్తుంది. కాలేజీ విద్యార్థుల రాక,పోకలకు సమస్యలు ఎదురుకోవడం జరుగుతుంది. కాలేజీ పోయే పిల్లలకు బస్సు చార్జీల సమస్య, రవాణా సమస్య పోయి రావడానికి గంటల తరబడి బస్సులో ప్రయాణించడం, చదువుకోవడానికి ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని గుండ్లపల్లి స్టేజి దాదాపు 30, 40 గ్రామాలకు మధ్యలో ఉన్నందున ఎటు చూసినా పది పదిహేను కిలోమీటర్ల దూరంలో వస్తుంది అన్ని గ్రామాల విద్యార్థులకు స్టూడెంట్ లకు దగ్గరలో ఉన్నందున దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము గాని అధికారులు ప్రజా ప్రతినిధులు జూనియర్ కాలేజీని మంజూరు చేసి పేద విద్యార్థులకు అందుబాటులో ఉండేలా మంచి చదువు కోసం ఉపయోగ పడుతుందని, కాలేజీని నిర్మించాలని తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.

## ఇఫ్తార్ విందులు మత సామరస్యతకు ప్రతీక

### వెంకటాపురం కార్పొరేటర్ సబితా గౌడ్



**అల్వాల్, మార్చి 28 (నిఘా న్యూస్):** ఇఫ్తార్ విందు మత సామరస్యతకు ప్రతీక అని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా గౌడ్ అన్నారు. గురువారం రాత్రి రాజీవ్ గాంధీ నగర్ ఇందిరా నగర్ లలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో కార్పొరేటర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఆమె, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జందార్ , నర్సింగ్, రాజేష్, ప్రభాకర్, జనార్దన్, స్థానికులు మోసిన్, రఫిక్,సాబేర్, ఇక్బాల్, రజాక్, అస్లామ్, తాజుద్దీన్, ఫరీద్, రిజ్వాన్,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

### పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**కోరుకొండ, మార్చి 28 (నిఘా న్యూస్):** కీలకమైన అన్ని రోడ్లను వెంటనే పూర్తి చేయాలని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బాలరామకృష్ణ ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో ఆయన పంచాయతీ రోడ్ల ప్రగతి సమీక్షిస్తూ ప్రారంభించిన అన్ని రోడ్లను పూర్తి చేయడంలో అలసత్వం వద్దని తెలిపారు. రాపాక రోడ్డు వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్య రోడ్లను నాబార్డ్ నిధులు, పి.ఆర్.ప్లెయిన్ నిధులతో ప్రతిపాదన చేయాలని తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్, గ్రామాల మధ్య కనెక్టివిటీ కి దోహదపడే రోడ్లకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన చెప్పారు. సీతానగరం- పురుషోత్తపట్నం రోడ్డు వల్ల రైతులు, యాత్రికులు, గ్రామాల ప్రజలకు సదుపాయం గా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కోటి - కూనవరం రోడ్డు పనిలో వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి రోడ్డు ను పూర్తి ఉపయోగం లోకి తేవాలని ఆయన ఆదేశించారు. గాదరాడ - కనుపూరు, గాదరాడ- నందరాడ రోడ్డు పనుల ప్రగతిని ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో పంచాయత్ రాజ్ డిఈ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గోన్నారు.

## మున్నూరు కాపుల జీవిత కాలపు సభ్యత్వ నమోదు

### తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు పిల్లి శ్రీనివాసరావు



**సికింద్రాబాద్, మార్చ్ 28 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు పిల్లి శ్రీనివాసరావు ఆదేశం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జీవితకాల సభ్యత్వాలు చేపట్టారు. అందులో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో ఉన్న మున్నూరు కాపు సోదరులంతా సభ్యత్వం నమోదు చేసుకోవాలని అధ్యక్షుడు చేపూరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్నూరు కాపు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు జీవిత కాలం సభ్యత్వం తీసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు సభ్యత్వ నమోదు అర్హులని ఆయన అన్నారు. ఇతర వివరాలకు 9347569250 కు సంప్రదించవచ్చని అన్నారు. గతంలో ఐదు వందలు ఉన్న సభ్యత రుసుము ఇప్పుడు కేవలం రెండు వందల రూపాయలకు రాష్ట్ర కార్యవర్గం తగ్గించినట్లు తెలిపారు.

## రైతు సంక్షేమానికి మరింత సహకారం

### బాట సింగారం రైతు సహకార సంఘం చైర్మన్ చేగూరి



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 28 (నిఘా న్యూస్):** రైతుల సంక్షేమానికి సంఘం మరింత సహకారం అందిస్తుందని చైర్మన్ చేగూరి భరత్ కుమార్ అన్నారు. శుక్రవారం బాటసింగారం రైతు సహకార సంఘం 56వ మహాజన సర్వసభ్య సమావేశం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని సంఘం ఆవరణలో సంఘం చైర్మన్ భరత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సంఘం వ్యవహారాల నివేదిక, లావాదేవీలను మేనేజర్ జక్కుల ఐలేష్ సభ్యులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ భరత్ కుమార్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి సంఘం మరింత సహకారం అందిస్తుందని రైతుల సంక్షేమమే ధ్యేయంగా సంఘం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ నార్లకొండ మల్లమ్మ యాదవ్, డైరెక్టర్ లు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, గంట శ్రీనివాసరెడ్డి, కందాడి మహిపాల్ రెడ్డి, మొగుళ్ల చిన్నయాదిరెడ్డి, బిజిలి బాల నరసింహ, ఇటికల మహేందర్ రెడ్డి, చింతల లక్ష్మమ్మ, మేకల రాములు, మేనేజర్ ఐలేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం అంబర్ పేట ఓవైసి నగర్ లో సోను ఆధ్వర్యంలో షకీల్, మక్బుల్ నేతృత్వంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో అంబర్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నజయ్ ముదిరాజ్, నరేంద్ర ముదిరాజ్, దశరథ్, రాజేష్, కాశి తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, మార్చ్ 28 (నిఘా న్యూస్):*

## రుణమేళాకు 84 మంది హాజరు

### ఎంపీడీవో హనుమారెడ్డి



**బెల్లంకొండ, మార్చి 28 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ సంబంధించిన మండలంలో మొత్తం 22 యూనిట్లకు గాను 224 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగా, 84 మంది మాత్రమే హాజరై నట్లు ఎంపీడీవో వై. హనుమారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగినటువంటి స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఇంటర్వ్యూలు జరుగుతున్నాయని పేదలైన నిరుద్యోగ యువత ఉపాధి కల్పించడంలో భాగంగా ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ కార్యక్రమానికి మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు ,ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ యూత్ చైతన్య గోదావరి బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిగాయి మండలంలోని పాలు గ్రామాల కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 3న ధ్వజస్తంభం ప్రతిష్ట



**బెల్లంకొండ, మార్చి 28 (నిఘా న్యూస్):** మండలంలోని పురాతన దేవాలయమైన కేతవరం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయమునకు ఏప్రిల్ 3న ప్రతిష్ట జరుగుతున్నట్లు ఈవో వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం కేతవరం నరసింహస్వామి, దేవాలయంలో జరుగునున్నట్లు తెలిపారు. ఈ ధ్వజస్తంభం పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లిలో తయారు చేయడం జరిగిందని 35 అడుగుల స్తంభాన్ని ప్రతిష్ట జరుగుతుందని ఈ కార్యక్రమానికి వేలాది గా ప్రజల తరలిరావాలని ఆయన తెలిపారు. ఈ ధ్వజస్తంభం ఈ గ్రామాల నుంచి ఊరేగింపుతో నరసింహ స్వామి దేవాలయమునకు తరలించారు.

## అభివృద్ధి పథంలో సహకార సంఘం

### నావంద్గి సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి



**తాండూరు, మార్చి 28 (నిఘా న్యూస్):** నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో కొనసాగిస్తున్నామని సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన రైస్ మిల్ నిర్మాణం, గోదాం నిర్మాణం పనులు పూర్తయ్యాయని తెలిపారు. పెట్రోల్ పంప్ నిర్మాణం కొనసాగుతుందని వివరించారు. కాసింపూర్ గ్రామంలో నూతన సొసైటీ కార్యాలయాన్ని నిర్మాణం చేయడానికి తీర్మానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. వరి కొనుగోలు కేంద్రాలతో వ్యవసాయ సహకార కేంద్రానికి ఆర్థికంగా లాభం చేకూరిందని అన్నారు. సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో కొనసాగించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రైతులు దీర్ఘకాలిక రుణాలను చెల్లించి తిరిగి రుణాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వద్దు

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- పారిశుద్ధ్యం, వీధిదీపాల

### అమలుపై జాప్యం చేయొద్దు




**షాద్ నగర్, మార్చ్ 28 (నిఘా న్యూస్):** పట్టణంలో రాబోయే వేసవిని పురస్కరించుకొని ప్రజలకు తాగునీటి వసతికి ఇబ్బంది లేకుండా మున్సిపల్ సిబ్బంది పూర్తిస్థాయిలో పనిచేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. శుక్రవారం పట్టణ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో కార్యాలయం సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ సమీక్ష సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలు తాగునీటి అవసరాల కోసం ఇబ్బందులు పడకుండా సత్వరమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి వసతికి సంబంధించిన వనరులను పటిష్ట పరచుకోవాలని కమిషనర్ కు సూచించారు. అదేవిధంగా బోర్లు ఏమైనా రిపేర్లు ఉంటే వెంటనే వాటిని మరమ్మత్తు చేయించి వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య పనుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని కాలనీలో డ్రైనేజీ సమస్యపై ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. దోమల బెడద లేకుండా ఫాగింగ్ చేయాలని సూచించారు. ముఖ్యంగా వీధి దీపాల రూప కల్పనలో నిర్లక్ష్యం చేయకూడదని ప్రజల అవసరాలకు అనుగుణంగా వీధి దీపాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. టియుఎఫ్ఐడిసి నిధులు మరో 10 రోజుల్లో వచ్చే అవకాశం ఉందని వీటితో అన్ని పనులు పూర్తి చేసుకోవచ్చని సూచించారు. మున్సిపల్ సిబ్బంది కొరత అంశాన్ని ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానని చెప్పారు. మున్సిపాలిటీకి వివిధ పనులపై వచ్చే ప్రజలకు సిబ్బంది తగు సమాధానం చెప్పాలని ముఖ్యంగా ఎల్ఆర్ఎస్ కు సంబంధించి ఎవరైనా అనుమానాలతో వస్తే వారికి నివృత్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవలు అందించడంలో సిబ్బంది ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ సునీత మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో సిబ్బంది అన్ని విధాల పనులు నిర్వహిస్తారని ఎక్కడ అలసత్వం జరగదని వివరించారు.

## మహిళా అధికారులను సన్మానించిన రెడ్ క్రాస్ బృందం



**షాద్ నగర్, మార్చి 28 (నిఘా న్యూస్):** షాద్ నగర్ డివిజన్ లో అత్యుత్తమ సేవలు అందిస్తున్న మహిళా అధికారులను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) రాష్ట్ర బృందం ఘనంగా సన్మానించింది. మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా, ఆర్డీవో ఎన్.ఆర్. సరిత, మున్సిపల్ కమిషనర్ సునీత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ విజయలక్ష్మి లను సత్కరించింది. ఈ కార్యక్రమంలో సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమిరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్. ప్రవీణ, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు మహిళా అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమిరెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు. కేవలం కుటుంబ వ్యవస్థకే కాకుండా, సమాజ నిర్మాణంలోనూ మహిళల పాత్ర అమోఘం. అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం లేకుండా ఎలాంటి పురోగతి సాధ్యం కాదు. వారు తమ విధి నిర్వహణలో చూపుతున్న నిబద్ధత, సమర్పణ గమనించదగ్గదని అన్నారు. సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు మాట్లాడుతూ షాద్ నగర్ డివిజన్ లో ఉన్న మహిళా అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆర్డీవో సరిత, డి ఎ వో జ్యోతి, మున్సిపల్ కమిషనర్ సునీత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ విజయలక్ష్మి, ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషా, సిడిపిఓ షబానా, పోలీస్ అధికారి సుశీల లాంటి మహిళా మణులు ప్రజా సేవలో ముందున్నారంటే అది మహిళా లోకానికి గర్వకారణం. స్త్రీలు సమాజ సృష్టికర్తలు, వారి సేవను వెలకట్టలేమని అభిప్రాయపడ్డారు. సిసిఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్. ప్రవీణ మాట్లాడుతూ ఒక స్వచ్ఛంద సంస్థ మహిళల సేవలను గుర్తించి గౌరవిస్తుందంటే, అది సమాజ అభివృద్ధికి మంచి సూచిక. మహిళగా నేను సైతం ఆత్మ సంతృప్తిని పొందుతున్నాను అని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో రెడ్ క్రాస్, సిసిఐ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లాంలో అత్యంత పవిత్రమైనది రంజాన్ మాసం

### మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్



**షాద్ నగర్, మార్చ్ 28 (నిఘా న్యూస్):** ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన మాసంగా, పర్వదినంగా ముస్లింలు రంజాన్ ను జరుపుకుంటారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు ఆవ జగన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసం ముస్లింల భక్తిశ్రద్ధలకు నిదర్శనమని, దయ, సహనం పెంపొందుతాయని అన్నారు. రంజాన్ మాసంలో ఎవరైతే ఉపవాస దీక్ష చేస్తారో వారిలో ఆధ్యాత్మిక శుద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో మతాలకు అతీతంగా పర్వదినాలను జరుపుకోవడం ఆనవాయితీ అని, అన్ని వర్గాల ప్రజలు అన్ని మతాలకు సంబంధించిన పర్వదినాలలో, వేడుకల్లో పాల్గొని తమ మానవత్వ భావాన్ని చాటుతారని తెలిపారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని గ్రామంలో జగన్ ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, మన్నె కవిత నారాయణ, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నటరాజ్, వీరేశం గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, నరసింహా నాయకులు ఫారూఖ్, అంజయ్య, కిరణ్ గౌడ్, ఆనంద్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఏడుపులగూడెం, ఎల్లాపురంలో కంకర తేలిన రోడ్లు

### నాణ్యతలేని సిసి రోడ్ల నిర్మాణ పనులు



**ఇల్లందు, మార్చి 28 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం మర్రిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల ఏడుపులగూడెం, ఎల్లాపురం గ్రామాలలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్ల నిర్మాణ పనులలో నాసరికం (లోకల్) ఇసుక వాడడం వల్ల రోడ్లు తొందరగా పాడవుతున్నాయంటున్న స్థానిక ప్రజలు. గత ప్రభుత్వంలో వేసిన సిసి రోడ్లు కనీసం రెండు సంవత్సరాలు కూడా లేవని ,కంకర తేలి నడవడానికి వీలు లేకుండా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రహదారులపై ప్రత్యేక దృష్టి సారించి మారుమూల గ్రామాలకు సీసీ రోడ్ల కొరకు నిధులు కేటాయిస్తున్న. అధికారుల పర్యవేక్షణ లోపంతో నాణ్యతలేని సిసి రోడ్లు నిర్మించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తపరిచారు. రాష్ట్ర ప్రభుత్వ సిసి రోడ్లకు నాణ్యమైన ఇసుక అందించేందుకు ఇసుక కూపన్ లు ఇస్తున్నప్పటికీ ఆ ఇసుక సిసి రోడ్లకు వాడకుండా.ఏ పనులకు వినియోగించారంటూ ప్రశ్నించారు. అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా సిసి రోడ్లకు నాణ్యమైన మెటీరియల్ వాడక పోగా, నీరు అందించకుండా గడ్డి చల్లి వదిలేసారని వాపోతున్నారు. ప్రజా ధనం దుర్వినియోగం చేస్తూ గ్రామాలలో నాసరికంగా సిసి రోడ్లు వెయ్యడం పట్ల సదరు కాంట్రాక్టర్ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాల ధనం వెచ్చించి నాసిరకం పనులు చేయడంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాధనం వృధా కాకుండా చూడాలని కోరారు.

# ప్రైమరీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ




**బాలాపూర్, మార్చ్ 28 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వినాయక హిల్స్ లోని లార్డ్స్ పాఠశాలలో క్రీడో ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన ప్రయోగాలు, ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మెన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థులకు చిన్ననాటి నుండి చదువు మీద సంపూర్ణ అవగాహన, ఆసక్తి కలుగజేసే పద్ధతి వల్ల నేర్పిన విద్య ఎప్పటికీ మరచిపోరని అందుకే లార్డ్స్ విద్య సంస్థలు ప్రీ ప్రైమరీ చిన్నారులకు వినూత్న విద్యా విధానం(క్రీడో)ను అవలంబిస్తుందని తెలియజేశారు. చిన్నారులను తమపాఠశాలలో అన్నివిధాలప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ లార్డ్స్ పాఠశాలలో నేర్పే చదువును చూస్తే పిల్లల భవిష్యత్తు మీద సంపూర్ణ నమ్మకం కలుగుతుందని, ఇలాంటి విన్నూత్నమైన ఎక్స్పీరియన్షియల్ టీచింగ్, లెర్నింగ్ మెథడాలజీనీ అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులు చూపిన ప్రతిభా పాటవాలను లార్డ్ స్కూల్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్ కుమార్, ప్రిన్సిపల్ జ్యోతిర్మయి. ఉపాధ్యాయులు కొనియాడారు.

## మతసామరస్యానికి పండగలు ప్రతీకలు

### పెబ్బేరు ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



**పెబ్బేరు, మార్చి 28 (నిఘా న్యూస్):** మత సామరస్యానికి పండుగలు ప్రతీకలుగా మిగులుతాయని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తరపున పెబ్బేరు మండల కేంద్రంలోని మసీదులో,ప్రభుత్వం తరపున సహారా ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే పండ్లను తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. హిందూ ముస్లిం తేడా లేకుండా ఇలాంటి పండుగలు కలిసి జరుపుకోవడం ఐక్యతకు నాందిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## పాఠశాలకు వెళ్లాలంటే... నాలుగు కిలోమీటర్లు నడవాల్సిందేనా..!

### రవాణా సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు



**మద్దూర్, మార్చి 28 (నిఘా న్యూస్):** ఆ పాఠశాలకు వెళ్లాలంటే ప్రతిరోజు నాలుగు కిలోమీటర్లు పాదయాత్ర చేయవలసిందేనని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లి గ్రామం నుండి సుమారు 150 విద్యార్థులు పై చదువుల కోసం ప్రతిరోజు పేదిరిపడ్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్తుంటారు. ఆ పాఠశాలకు రవాణా సౌకర్యం లేక ప్రతిరోజు వెళ్లడానికి రెండు కిలోమీటర్లు, సాయంత్రం తిరిగి ఇంటికి రావడానికి రెండు కిలోమీటర్లు, మొత్తం నాలుగు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్తున్నామని, విద్యార్థులు తెలిపారు. తమ గ్రామంలో ప్రైమరీ స్కూల్ వరకే ఉండడంతో, హై స్కూల్ వరకు చదువుకోవాలంటే పాదయాత్ర చేసుకుంటూ పేదిరిపడ్ లో ఉన్న పాఠశాలకు వెళ్లక తప్పదని విద్యార్థులు వాపోయారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రవాణా సౌకర్యం కల్పించాలని విద్యార్థులు కోరారు.

## దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవ కమిటీ సభ్యునిగా రావుల



**అంబర్ పేట, మార్చి 28 (నిఘా న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతిని వచ్చే నెల 3నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ రవీంద్ర భారతిలో అధికారికంగా నిర్వహిస్తుంది. హైదరాబాద్ కురుమ యువత అధ్యక్షుడు, అంబర్ పేటకు చెందిన రావుల సుధాకర్ ను ఈ జయంతోత్సవ కమిటీ సభ్యుడిగా నియమించారు. ఈ సందర్భంగా రావుల సుధాకర్ శుక్రవారం కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశంను మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ అరుణ్ కుమార్, మంగ వెంకటేష్, కమలాకర్, ఏలేందర్, శ్యామల సభ్యులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ర్యాంకర్ ను సన్మానించిన ఎమ్మెల్యే



**పెబ్బేరు, మార్చి 28 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన అజయ్ కుమార్ రెడ్డి ఇటీవల నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలలో సత్తా చాటడంతో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివే ప్రతి విద్యార్థికి మంచి గుర్తింపు ఉంటుందని, జోనల్ టాపర్, రాష్ట్ర 17వ ర్యాంకు సాధించిన అజయ్ కుమార్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా నిలిచాడని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖను అగ్రస్థానంలో నిలపాలి



**విశాఖపట్నం, మార్చి 28 (నిఘా న్యూస్):** స్వర్ణాంధ్ర సాకారం లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అధికారులు సమిష్టి కృషిచేసి విశాఖ జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ నిర్దేశించారు. ఈ నెల 25, 26వ తేదీల్లో రాష్ట్ర సచివాలయంలో సీఎం అధ్యక్షతన జరిగిన మూడో విడత కలెక్టర్ల సదస్సు అంశాలను శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో జరిగిన సమావేశంలో జిల్లా అధికారులకు వివరించారు.

## బషీరాబాద్ లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్



**తాండూరు, మార్చి 28 (నిఘా న్యూస్):** పవిత్రమైన రంజాన్ మాసం ను పురస్కరించుకుని బషీరాబాద్ మండల కేంద్రంలోని మస్జిద్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, రోహిత్ మహారాజ్, మహారాజుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఖర్జూర, పండ్లు తినిపించడంతో ఉపవాసాన్ని వదిలారు. సామూహిక ప్రార్థనలు చేసిన అనంతరం అందరూ కలిసి భోజనం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒకటేనని వివరించారు.

## తిరుమలలో పంచాంగ పఠనానికి ఆహ్వానం

### బ్రహ్మశ్రీ పులుపుల వేంకట ఫణి కుమార శర్మ



**బెల్లంకొండ, మార్చి 28 (నిఘా న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో జరిగే ఉగాది వేడుకల్లో పంచాంగ పఠన కర్తగా వ్యవహరించడానికి బెల్లంకొండ వాస్తవ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, జ్యోతిష పండితులు బ్రహ్మశ్రీ పులుపుల వేంకట ఫణి కుమార శర్మ ఆహ్వానం అందుకున్నారు, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ ఆదివారం ఉదయం తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగే ఉగాది వేడుకలలో పంచాంగ పఠనం చేస్తారు.

## ఆస్తి పన్ను బకాయిల వడ్డీలో 90 శాతం రాయితీ

### మేడ్చల్ మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి




**మేడ్చల్, మార్చి 28 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ స్కీం ద్వారా ఆర్థిక సంవత్సరం 2024-2025 వరకు గల ఆస్తిపన్ను బకాయిల వడ్డీలో 90శాతం రాయితీ కల్పిస్తూ జీవో జారీ చేయడం జరిగిందని మేడ్చల్ మున్సిపాలిటీ కమిషనర్ బి. నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పన్ను రాయితీ మార్చి 31వ తేదీ వరకు మాత్రమే వర్తిస్తుందని కావున మేడ్చల్ మున్సిపాలిటీ ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని, మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కమిషనర్ నాగిరెడ్డి కోరారు.

# షాద్ నగర్ లో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**షాద్ నగర్, మార్చ్ 28 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడుస్తోందని ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొండంత అండగా నిలబడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రజలకు స్వయంగా అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా మండలాలైన ఫరూక్ నగర్, కొత్తూరు కొందుర్గు చౌదరిగూడా కేశంపేట నందిగామ మండలాలకు చెందిన 65 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.24లక్షల 5 వేల రూపాయలను చెక్కులను స్వయంగా అందజేశారు. అదేవిధంగా కొత్తూరు మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులు, కొందుర్గు మండలానికి చెందిన 53, చౌదరిగూడా మండలానికి చెందిన 42 మంది లబ్ధిదారులు, కేశంపేట మండలానికి చెందిన 79 మంది, నందిగామ మండలానికి చెందిన 16 మందికి మొత్తం 218 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల కింద ప్రభుత్వం రూ. 2 కోట్ల 18 లక్షల 10 వేల 116 రూపాయల చెక్కులను అందజేసినట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు ప్రజలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు పనిచేస్తారని ఇందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు.

వందలాది మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం అందజేయడంతో ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంతో పాటు మండల పరిషత్ సమావేశ మందిరం జనాలతో కిక్కిరిసి పోయింది. లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో పెద్ద ఎత్తున తరలి రావడంతో కార్యక్రమం విజయవంతమైంది. ఉగాది రంజాన్ పండుగలకు ముందు ప్రభుత్వం ద్వారా చెక్కులు అందజేయడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. పండగకు ముందు తమకు చెక్కులు అందజేసినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా తమను ఆదుకోవడం పట్ల పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, ఆయా మండల పార్టీల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జంగా నరసింహా యాదవ్, చలివేంద్రం పల్లి రాజు, హరినాథ్ రెడ్డి, కే చెన్నయ్య, సుదర్శన్ గౌడ్, గంద్రాతి బాలరాజు గౌడ్, కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, చంద్రకాంత్, వై.యాదగిరి యాదవ్, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, సీతారాం, లింగారెడ్డిగూడెం అశోక్, జాంగారి రవి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఇఫ్తార్ విందు: ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి, మార్చి 28 (నిఘా న్యూస్):** తిరుపతిలో 'శుక్రవారం షాది మహల్ లో ప్రార్థనల నిర్వహించి ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులకు రంజాన్ ఎంతో పవిత్రమైందని వారికి ఎమ్మెల్యే ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ అల్లా ఆశీస్సులు ముస్లీం సోదరుల తో పాటు అందరిపై ఉండాలని, ముస్లీం ల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు కట్టుబడి ఉన్నారన్నారు. ముస్లింలు ఎంతో ఐక్యమత్యంగా ఉంటారని కుల, మతాలకు అతీతంగా అందరం కలిసి ఈ ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గత ఎన్నికల్లో ముస్లిం సోదరులు ఎన్డీఏ కూటమికి అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలవడానికి సహకరించారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సంతోషం వ్యక్తం చేశారు. ముస్లింల తోడ్పాటుకు జీవితాంతం నేను రుణపడి ఉంటానన్నారు. ముస్లీం లకు ఏ చిన్న సమస్య వచ్చినా కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటానని హామీ ఆయన ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల మైనారిటీ నాయకులు, జనసేన, టీడీపి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు అండగా సహకార సంఘం

### దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ

**మధిర, మార్చి 28 (నిఘా న్యూస్):** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధి దెందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న కోట వెంకటకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు సకాలంలో రుణాలు అందించడంతోపాటు సబ్సిడీ ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ కింద రూ.3 కోట్ల 50లక్షల రుణమాఫీ అయిందని తెలిపారు. సంఘం ఖాతాదారులు సంఘంలో తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా చెల్లించి సంఘం ఆర్థిక ఎదుగుదలకు తమ తోడ్పాటు అందించాలని కోరారు. సంఘం అభివృద్ధి లక్ష్యంగా సంఘం పాలకవర్గంతో పాటు సిబ్బంది పని చేస్తున్నారని అందుకు సంఘం లాభాల బాటలో ఉందని అన్నారు. సమావేశంలో ఖాతాదారులు అడిగిన పలు ప్రశ్నలకు అధ్యక్షులు వెంకటకృష్ణ




సమాధానాలు చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ ఏడుకొండలు, సంఘం సెక్రెటరీ నెలకుదుటి వెంకటేశ్వరరావు,ఏ ఎస్ ఎస్ ఇ సెక్రెటరీ అయితం శ్రీనివాసరావు, సంఘం డైరెక్టర్లు,సంఘం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లపై తూప్రాన్ లో సమీక్ష



**తూప్రాన్, మార్చి 27 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను ప్రాపర్టీ టాక్స్ ఇతర నాన్ టాక్సెస్ కలెక్షన్ పై రివ్యూ చేయడానికి సిడిఎంఏ కార్యాలయం నుండి స్పెషల్ ఆఫీసర్ శ్రీపాద రామేశ్వర రావు హాజరైనారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డితో పాటు మున్సిపల్ మేనేజర్ రఘువరన్, కార్యాలయ సిబ్బందితో ప్రాపర్టీ టాక్స్ వాటర్ చార్జెస్, ట్రేడ్ లైసెన్స్, కలెక్షన్ల పై రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. కలెక్షన్ పర్సంటేజ్ ని మెరుగు పరచుకోవడానికి, తగు సూచనలు చేయడమే కాకుండా 31వ తేదీ ముగిసే వరకు రోజున 10 లక్షల రూపాయలను వసూలు చేసే విధంగా యాక్షన్ ప్లాన్ చేసుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. జి ఎస్ డి పి లో తూప్రాన్ పురపాలక సంఘం టార్గెట్ ని అచీవ్ అయినందున కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డిని అభినందించడం జరిగింది. పట్టణ ప్రజలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తుందందున ప్రాపర్టీ టాక్స్, ఇతర టాక్స్ లను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించగలరని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి పేర్కొన్నారు.

## టీబి లక్షణాలు కనిపిస్తే వైద్య పరీక్షలు చేయించుకోవాలి

### వైద్యుల సూచన మేరకు మందులు వాడి టీబి వ్యాధిని నయం చేసుకోవాలి

**రాజేంద్రనగర్, మార్చి 28 (నిఘా న్యూస్):** క్షయ వ్యాధి(టీబీ) నిర్మూలన దిశగా మరో కీలక అడుగు పడింది. జాతీయ టిబి,డే దినోత్సవాన్ని పురస్కరించుకుని, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అవగాహన కల్పించే దిశలో భాగంగా,ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్,టీబీ నిర్మూలనపై ఐఈసీ ప్రచార సామగ్రిని అయన కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ క్షయ వ్యాధి పూర్తిగా నయం చేయగలిగే వ్యాధి అని,కానీ, సరైన అవగాహన లేకపోవడం,నిర్లక్ష్యం కారణంగా ఇది ఇంకా సమస్యగా మారిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,టీబీ ముక్త్ భరత్, లక్ష్యాన్ని ముందుంచుకుని, ఉచిత పరీక్షలు, మందులు, పోషకాహార మద్దతు అందిస్తున్నాయని తెలియజేశారు. ప్రజలందరూ దీనిపై అప్రమత్తంగా ఉండి, లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకోవాలని అని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ రహీం మాట్లాడుతూ టీబీ నిర్మూలనలో ప్రత్యేక హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా మైక్రోస్కోపీ పరీక్షలు,ఎక్స్-రే స్కానింగ్, రక్తపరీక్షలు అందిస్తున్నామని అన్నారు. టీబీ రోగులకు సరైన వైద్య సేవలు, పోషకాహారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిక్షేపం కింద ఆర్థిక



సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. టీబీ అలర్ట్ ఇండియా ప్రోగ్రామ్ కో,ఆర్డినేటర్ కిరణ్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో టీబీ పట్ల భయం పోగొట్టడమే కాకుండా, వైద్య పరీక్షలు చేయించుకోవడానికి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి,టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఉచితంగా అందుబాటులో ఉన్న వైద్య సేవలు వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీయూ టిబి సూపర్వైజర్ నరేష్ కుమార్,హెల్త్ సూపర్వైజర్ రహీం, హెల్త్ ప్రొఫెషనల్ మధుబాబు,టిబి అలర్ట్ ఇండియా ప్రోగ్రాం కో,ఆర్డినేటర్ కిరణ్,ఆశా కార్యకర్త పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక టిప్పర్ స్వాధీనం



**నారాయణపేట, మార్చి 28 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం దామరగిద్ద పోలీస్ వారు పెట్రోలింగ్ సమయంలో దామరగిద్ద పి.హెచ్.సి మలుపు దగ్గర ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేని ఇసుక లోడుతో టిప్పర్ వస్తుండగా దాన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అట్టి టిప్పర్ ఓనర్ రమేష్, టిప్పర్ డ్రైవర్ వెంకటేష్ పై దామరగిద్ద ఎస్సై పి.రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ ప్రకటించారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ గా సంతోష్



**ధర్మపురి, మార్చి 28 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలో ఖిలావనపర్తి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం చైర్మన్ గా పోల్ దాసరి సంతోష్ నియామకం అయ్యారు. చైర్మన్ సంతోష్, కమిటీ సభ్యులు శుక్రవారం ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి పూల మొక్క అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్,మాజీ ఏఎంసీ చైర్మన్ కొత్త నరసింహులు నాయకులు ఉన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఎం ధర్నా



**మొవ్వ, మార్చి 28 (నిఘా న్యూస్):** విద్యుత్ చార్జీలు తగ్గించాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుచున్న కార్యక్రమంలో భాగంగా కోసూరు సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. చార్జీలు తగ్గించాలని, సర్దుబాటు చార్జీలు ప్రభుత్వమే భరించాలని, స్మార్ట్ మీటర్లు బిగింపు నిలుపుదల చేయాలని, అదాని తో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలపై విచారణ చేయాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మొవ్వ మండలం కోసూరు లో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం మొవ్వ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణ రావు, పార్టీ సీనియర్ సభ్యులు బత్తిన రామచంద్రరావు, మురహరి రెడ్డి, కొడాలి కరుణాకర రావు, బొల్లా సుబ్రహ్మణ్యం, సిఐటియు నాయకులు కొడాలి శ్రీనివాసరావు, కాకి రాజశేఖర్, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు సీతాదేవి, దుర్గారాణి, వెంకటసుబ్బమ్మ, నాగేశ్వరమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


## స్టడీ సర్కిల్ లో ఎస్ఐ రమేష్ మోటివేషన్ పాఠాలు



**సిరిసిల్ల, మార్చి 28 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్లా బీసీ స్టడీ సర్కిల్ ఉద్యోగ నైపుణ్య శిక్షణ కేంద్రానికి సిరిసిల్ల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ అల్లం రమేష్ శుక్రవారం సందర్శించి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్ఆర్ బి,బ్యాంకింగ్, యస్.యస్.సి. కోచింగ్ విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ చెప్పడం జరిగిందని తను చదువుకున్న స్థితి గతులు,ఇప్పుడు వస్తున్న పేపర్ మోడల్ గూర్చి, ఆర్థమాటిక్ అప్లికేషన్ మెథడ్ గూర్చి,కరెంట్ అఫ్ఫైర్స్ గూర్చి పూర్తిగా విశ్లేషణముగా వివరించారని వెంకటస్వామి తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్ హరీష్, ఫాకల్టీ నాగరాజు సార్,సిబ్బంది సురేష్, దివ్య, ప్రసాద్,మురళి, వనిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను చితకబాధితున్న పీఈటీని సస్పెండ్ చేయాలి

### డీబీఎస్ఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్ డిమాండ్



**కూత్బులాపూర్, మార్చి28 (నిఘా న్యూస్):** అకారణంగా చిన్నపిల్లలను చితకబాదుతున్న కూత్బులాపూర్‌లోని తెలంగాణ మైనారటి రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ పీఈటీ నవీన్ ను సస్పెండ్ చేయాలని దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్(డీబీఎస్ఎఫ్) రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ మూడు రోజుల క్రితం 9వ తరగతి స్టూడెంట్స్ చెవుల మీద కొడితే రక్తం వచ్చిందన్నారు. గతంలో కొట్టినట్టే మళ్ళీ విద్యార్థుల మీద రౌడీయిజం చూపిస్తున్నాడని ఇతని మీద స్టూడెంట్స్ పేరెంట్స్ మండి పడుతున్నారు. స్కూల్లో పిల్లలను ఇష్టం వచ్చినట్టు కొడుతున్నాడని 2013లో కే.పీ.హెచ్.బీలో ఇతని మీద కేసు కూడా పెట్టారన్నారు.

## దొంగల మైసమ్మ చౌరస్తాలో చైన్ స్నాచింగ్



**శామీర్‌పేట, మార్చి 28 (నిఘా న్యూస్):** శామీర్ పేట మండలం దొంగల మైసమ్మ చౌరస్తాలో ఓ వృద్ధురాలి మెడలో నుండి బంగారం దొంగిలించడం జరిగింది. ఈ సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కీసర వైపు వెళుతుండగా డొమోస్ విల్లాస్ కి కొద్ది దూరంలో గల ఒక వెంచర్ నందు సరపల్లి వరలక్ష్మి (80)మెడలోని బంగారు పుస్తెలతాడు గుర్తు తెలియని వ్యక్తి లాక్కుపోయారని సమాచారం. వెంటనే ఇట్టి స్థలానికి వెళ్లి విచారించగా వృద్ధురాలు శుక్రవారం తిమ్మాయిపల్లి నుండి దేవరయంజాల్‌కి వచ్చి పింఛన్ డబ్బులు తీసుకొని తిరిగి దేవయాంజల్లో బస్సు ఎక్కి తూముకుంటలో దిగి మరల బస్సు ఎక్కి తందూరి ఎక్స్ రోడ్ దగ్గర దిగి, కీసర వైపు వెళ్తున్న ఆటో వద్ద కూర్చుని ఉండగా ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్ పైన వచ్చి ఆమెని తిమ్మాయిపల్లిలో దింపుతానని నమ్మబలికి బైక్ పై ఎక్కించుకొని కొద్ది దూరం వెళ్ళాక కుడివైపున గల వెంచర్ లోకి తీసుకొని వెళ్లి ఆమె మెడలోని రెండు తులాల బంగారు పుస్తెలతాడు లాక్కొని పారి పోయాడు. అతని వయసు దాదాపు 25నుండి 30మధ్య ఉంటుందని, అలాగే తెలుపు రంగు ప్యాంటు, ఆకుపచ్చ రంగు చొక్కా ధరించి, తెలుగులో మాట్లాడుతున్నాడని బాధిత మహిళ వివరించారు. ఇట్టి విషయంపై షామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## జూన్ 2వ తేదీలోగా ఉద్యమకారులను గుర్తించాలి

- లేనిపక్షంలో మరో పోరాటానికి టియు జెఎసి సిద్ధం
- టియు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగీశెట్టి క్రిస్టఫర్



**వలిగొండ, మార్చి 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులను జూన్ రెండులోగా గుర్తించకుంటే తిరుగుబాటు తప్పదని మరో పోరాటం చేయడానికి టీ యు జేఏసీ సిద్ధంగా ఉందని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగీశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆయన గురువారం టి యు జేఏసీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అదే విధంగా ఉద్యమకారులను కూడా గుర్తించి ఆదుకోవాలని ఉద్యమకారులు లేనిదే త్యాగాలు లేనిదే బలిదానాలు లేనిదే రాష్ట్రం రాలేదని గుర్తించు కోవాలన్నారు. ఏప్రిల్ 20, 21 తేదీలలో హైదరాబాదులో ఇందిరాపార్కు వద్ద టీయూజేఏసీ మహాసభలు జయప్రదం చేయాలని ఆయన ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పబ్బు లక్ష్మయ్య గంగదారి సత్తయ్య మంటి లింగయ్య గంధమల్ల గోపాలు తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ తొలగించిన...

# ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు ఏవి..?

- ఎండలోనే మండుతున్న ప్రయాణికులు
- స్థానిక నాయకులు అధికారులకు ముడుపులు ముట్టాయా..!
- ఆర్టిసి చర్యలకు మున్సిపల్ అధికారుల అడ్డు పుల్ల







**నాగారం, మార్చి 28 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని విజయ హాస్పిటల్ వద్ద సుమారు 25 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండు అక్రమంగా రాత్రికి రాత్రే తొల గించిన విజయ హాస్పిటల్ యాజమాన్యంపై ఆర్టీసీ అధికారుల చర్యలకు మున్సిపల్ అధికారులు అడ్డు. వివరాల్లోకి వెళితే నాగారం మున్సిపల్ పరిధిలోని విజయ హాస్పిటల్ వద్ద సుమారు 25 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసినటువంటి బస్టాప్ ను అక్ర మంగా తొలగించిన విజయ హాస్పిటల్ యజమా న్యంపై ఆర్టీసీ అధికారులు చర్యలకు పూనుకోగా, మున్సిపల్ అధికారులు అది ఏర్పాటు చేయించడం మా పని అని ప్రజలపై బాధ్యత ఉన్నట్లు వ్యవహ రించారు. తొలగించి 16రోజులు కావస్తున్న ఇప్పటి వరకు ఎలాంటి బస్టాండ్ ఏర్పాటు చేయక పోవ దంతో ఎండలో బస్టాండ్ వద్ద కూర్చున్న ప్రయా ణికులు. సామాన్య ప్రజల పట్ల ఆర్ టి సి సంబంధిత అధికారులకు బాధ్యత ఉన్న స్థానిక మున్సిపాలిటీ అధికారులు దానికి అడ్డుగా ఉండి ఏర్పాటు తిరిగి ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు, నాయకులు, అధికారులు ప్రజలచే ఎన్నుకోబడి ప్రజల పన్నులచే జీతాలు తీసుకుంటూ అదే ప్రజలకు సేవ చేయడంలో బాధ్యత రహితంగా వ్యవహరి స్తున్నారని ప్రయాణికులు విమర్శించారు. దీనిపై ఉన్న తాధికారులు స్థానిక జిల్లా కలెక్టర్ అక్రమంగా బస్టాం డ్‌ను తొలగించిన విజయ హాస్పిటల్ యజమాన్యంపై చర్యలు తీసుకొని తొలగించిన బస్టాండ్ ను మరల ఏర్పాటు చేయించాలని ప్రయాణికులు కోరారు. కొత్త ఆర్టీసీ బస్టాండులు ఏర్పాటు చేయకపోగా గతంలో ఏర్పాటు చేసినటువంటి బస్టాండ్లను అక్రమంగా తొలగించడంపై తీవ్ర ఇబ్బందులకు ప్రయాణికులు ఎండలో కూర్చొని ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్నామని మా పట్ల అధికారులకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక మున్సిపాలిటీ అధికారులు విజయ హాస్పిటల్ యజమాన్యం పై చర్యలు తీసుకొని తిరిగి మరల బస్టాండ్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బస్టాండ్‌కు ఎదురుగా ఉన్నటువంటి 9వ వార్డు మాజీ కౌన్సిలర్ కొమురెల్లి అనిత రెడ్డి ఎంత పోరాడినా ఫలితం శూన్యం. 7వ వార్డు మాజీ కౌన్సిలర్ సహకరించక పోవడంతో ఇప్పటివరకు బస్టాండ్ తిరిగి మరల ఏర్పాటు చేయడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. వేసవి కాలం కావడంతో ప్రజలు బస్సు కోసం నిలుచుటకు నీడ లేక బస్టాండు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల పట్ల బాధ్యతాయుతంగా అధికారులు పనిచేయాలని ప్రయాణికులు కోరారు.

## ముగ్గురు పిల్లలకు విషమిచ్చి...

# అపస్మారక స్థితికి చేరుకున్న తల్లి

**అమీన్‌పూర్, మార్చి 28 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీ రాఘవేంద్ర కాలనీలో ముగ్గురు పిల్లలు మృతి చెందగా తల్లి అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఘటన చోటుచేసుకుంది. అమీన్ పూర్ మున్సిపాలిటీ రాఘవేంద్ర కాలనీలో చెన్నయ్య, రజిత దంపతుల కూతుర్లు సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8) అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. సంఘటన స్థలానికి పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకాజ్ పోలీసుల కథనం ప్రకారం చెన్నయ్య వాటర్ ట్యాంకర్ నడుపుతుండగా, భార్య రజిత ఓ ప్రైవేటు స్కూల్‌లో టీచర్ గా పనిచేస్తోంది. రాత్రి కుటుంబ సభ్యులందరూ కలిసి భోజనం చేయగా భార్య, ముగ్గురు పిల్లలు పెరుగన్నంతో తినగా భర్త చెన్నయ్య పప్పు అన్నంతో భోజనం చేసి వాటర్ ట్యాంకు ట్రాక్టర్ తో చందానగర్ కు వెళ్లాడు. రాత్రి 11 గంటలకు తిరిగి ఇంటికి వచ్చే సరికి ముగ్గురు పిల్లలు, భార్య పడుకుని ఉన్నారు. తెల్లవారుజామున భార్య రజిత తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతుండడంతో చెన్నయ్య ఇరుగుపొరుగు వారిని పిలిచి భార్యను స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఇంట్లో పిల్లల గురించి ఆరా తీయగా ముగ్గురు పిల్లలు అప్పటికే మృతి చెంది ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలు, ఎలా మృతి చెందారనే పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## జూన్ 2వ తేదీలోగా ఉద్యమకారులను గుర్తించాలి




**శేరిలింగంపల్లి, మార్చి 28 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి లోని గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ , తెలంగాణ స్పోర్ట్స్ కౌన్సిల్ ఛైర్మెన్ శివసేన రెడ్డి, ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ నిఖత్ జరీన్, మాజీ అంతర్జాతీయ క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్ , ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ కోసం ప్రత్యేక శ్రద్ధతో తగిన సౌకర్యాలను సమకూర్చి క్రీడాకారులను ప్రోత్సహించడం సంతోష దాయకం అన్నారు. క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రీడలలో ప్రతిభా పాటవాలను ప్రదర్శించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, క్రీడాకారులకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్, నేషనల్ కరాటే అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండగ ఐక్యత సోదర భావానికి ప్రతీక

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహా



**సంగారెడ్డి, మార్చి 28 (నిఘా న్యూస్):** రంజాన్ పండుగ ఆధ్యాత్మికతకు, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జోగిపేటలోని శ్రీరామ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాజిక ఐక్యత, సోదరభావం ముఖ్యమని పేర్కొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు స్వయంగా ఫలహారాలు అందజేస్తూ ఉపవాస విరమణ చేయించారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి అన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడుతూ, అన్ని మతాలు ప్రేమ, ఐక్యత సందేశాన్ని అందిస్తాయని, మనుషులంతా పరస్పర గౌరవం, సోదర భావంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఆర్‌డీఓ పాండు, తహసీల్దార్ విష్ణు సాగర్, ముస్లిం మైనారిటీ ప్రతినిధులు మీర్ గోరె అలీతో పాటు ముస్లిం మైనారిటీ సోదరులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న బీసీల పోరు గర్జన

### దేశ రాజధానిలో ఏర్పాట్లను పర్యవేక్షించిన కనకాల శ్యామ్




**న్యూఢిల్లీ, మార్చ్ 28 (నిఘా న్యూస్):** దేశ రాజధాని న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్ లో ఏప్రిల్ రెండవ తేదీన జరగబోయే బీసీ ల పోరు గర్జన మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్ల కోసం జాతీయ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, జాతీయ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ గత నాలుగు రోజులుగా ఢిల్లీ చేరుకొని ఏర్పాట్లపై పరిశీలిస్తూ ఈ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించే వరకు ఢిల్లీ వదిలిపెట్టి వచ్చేదే లేదని మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బీసీ బిడ్డలు కదలి రావాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ కబ్జా భూముల్లో హెచ్చరిక బోర్డులు

### భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు : తాసిల్దార్ వకీల్



**ధర్మపురి, మార్చి 28 (నిఘా న్యూస్):** నియోజక వర్గంలోని ధర్మారం మండ లంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురైతే నా దృష్టికి ప్రజలు తీసుకురావాలని తహసిల్దార్ ఎండి వకిల్ అన్నారు. గత కొన్ని సంవ త్సరాల నుండి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయన్న సమాచారం తాసిల్దార్ దృష్టికి రావడంతో ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ లో భాగంగా ధర్మారం మండల కేంద్రములో అన్యాక్రాంతంకు గురి అయిన ప్రభుత్వ భూములను గుర్తించారు. మొత్తం రెండు ఎకరాల ఐదు గంటల విస్తీర్ణం గల భూమిలో రెవెన్యూ సిబ్బందితో 4 ప్రదేశములలో హెచ్చరిక బోర్డ్ లు ఏర్పాటు చేయించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఏ గ్రామంలో నైనా ప్రభుత్వ భూములు కబ్జాకు గురైతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ పేర్కొన్నారు.

## ఎస్సీ రుణాలను రద్దుచేసి...

# యువ వికాసం పేరుతో మళ్లీ దరఖాస్తులా..!

- లబ్ధిదారులకు నాలుగేళ్లుగా ఆశలు కల్పించిన ఎస్సీ కార్పొరేషన్
- ఉన్న ఫలంగా వాటిని రద్దు చేయడం దుర్మార్గం
- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

**బోనకల్, మార్చి 28(నిఘా న్యూస్):** ఎస్సీ కార్పొరేషన్ రుణాలను రద్దుచేయటం దుర్మార్గమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని విమ ర్శించారు. మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సి కార్పొరేషం లో 2020-21సంవత్సరం నుండి ఎంపికయిన లబ్ధిదారులకు రేపో మాపో రుణాలు ఈ ఆర్థిక సంవత్సరం మార్చిలో అకౌంట్‌లలో జమచేస్తారని ఎదురు చూశారని అన్నారు. ఇది ఇలా ఉండగా అసలుకే ఎసరు పెట్టారని, కొండ నాలుకకు మందువేస్తే ఉన్న నాలుక ఊడినట్లు గత నాలుగు సంవత్సరాలు ఊరించి నిధులు ఇవ్వకుండా ఈ సంవత్సరం పేరు మార్చి రాజీవ్ యువ వికాసం పేరున లబ్ధిదారుల నిరీక్షణకు నీళ్లు చల్లారని అవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వంలో నైనా సబ్సిడీ నిధులు జమ చేస్తారనుకొంటే నాలుగు సంవత్సరాల నుండి ఎంపికయిన లబ్ధిదారులు దరఖాస్తులు ఆకస్మాత్తుగా కంప్యూటర్ సర్వర్ లో రిజెక్ట్ చేయటం వలన వారి నెత్తిన పిడుగు పడ్డట్టు అయిందని అన్నారు. ఒకవైపు నిరుద్యోగం, ఇంకోవైపు వయెపరిమితి దాటి కుటుంబ పోషణ భారంగా మారిన తరుణంలో కనీసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నైనా స్వయం ఉపాధి పొందే యూనిట్ లు పెట్టుకొందామని దరఖాస్తు చేయగా అధికారులు ఎంపిక చేశారని పేర్కొన్నారు. ఆనాటి నుండి కళ్ళు కాయలు కాచే దాకా ఎదురు చూస్తున్నా, వారి భావి భవిష్యత్ కు రాజీవ్ యువ వికాసం అనే కొత్త పథకం రచించి తిరిగి మరలా వారినే దరఖాస్తు చేయమనడం హాస్యాస్పదం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ లో జిల్లావ్యాప్తంగా వివిధ యూనిట్ లకు సుమారు ఆరు వేల మంది దరఖాస్తు చేశారని అన్నారు. నైపుణ్యం లేనివారిని, నైపుణ్యం ఉన్న వారిని వేరుచేసి అంబేద్కర్ భవనంలో 2021న ఇంటర్వ్యూలు నిర్వహించిందని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం సుమారు 600 మందిని ఎంపిక చేశారని, వారిలో నైపుణ్యంలేని వారికి శిక్షణ కూడా ఇచ్చారని అన్నారు. ఆఘ మేఘాల మీద 26 నవంబర్ 2022 న అందరికి కవరింగ్ లెటర్స్ ను కూడా ఇష్యూ చేసి నేటికీ సబ్సిడీ నిధులు అకౌంట్లలో జమ చేయకుండా దరఖాస్తులను తిరస్కరించి, మరలా కొత్తగా దరఖాస్తు చేయమనడం దుర్మార్గమని అని దళిత మేధావులు, నిరుద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా గత 2020-21 నుండి ఎంపిక అయిన లబ్ధిదారులు దరఖాస్తులను యధావిధిగా పునరుద్ధరించి సబ్సిడీ నిధులు మంజూరు చేయాలని మరలా వారు దరఖాస్తు చేయకుండా మినహాయించాలని కోరారు. ఇప్పటికైనా నిరుద్యోగుల ఆవేదన అర్థం చేసుకొని ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com